నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
మంగళవారం | సెప్టెంబర్ 10, 2024 | www.navatelangana.com

ప్రజావాణికి ఫిర్యాదులు నిల్


ప్రజావాణిలో పాల్గొన్న అధికారులు

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ పట్టణ కేంద్రంలో ప్రతి సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి దరఖాస్తులు రాలేదని తహసీల్దార్ శివప్రసాద్ తెలిపారు. మండల ప్రజలు ఆయా శాఖల తమ సంస్థలు పరిష్కారం కొరకు తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాహుల్ హాస్పిటల్ లైసెన్స్ రద్దు

- డిఎంఅండ్‌హెచ్‌ఓ ఆదేశాలు


నోటీసును అందజేస్తున్న అధికారి

నవతెలంగాణ-లింగంపేట్

మండల కేంద్రంలోని రాహుల్ హాస్పిటల్ లైసెన్స్ రద్దు చేస్తున్నట్లు జిల్లా వైద్యాధికారి ఆదేశాలు జారీచేశారు. రాహుల్ హాస్పిటల్ లైసెన్స్‌ను రద్దు చేస్తున్నట్లు జిల్లా వైద్యాధికారి ఆదేశాలు జారీ చేయడంతో సోమవారం రద్దు పత్రాలను నిర్వాహకులకు అందజేశారు. ఇక నుంచి ఈ ఆస్పత్రిలో ఎలాంటి చికిత్సలు చేయవద్దని సంబంధిత అధికారులు సూచించారు. గత 10 రోజుల క్రితం జిల్లా వైద్య సిబ్బంది జిల్లా వైద్యాధికారి ఆదేశానుసారం ఆసుపత్రిని తనిఖీ చేయగా.. ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్‌తో పాటు తదితర వస్తువులు ఉండటంతో వైద్యాధికారులు ఆసుపత్రిని సీజ్ చేశారు.


బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు, నాయకులు

తెలంగాణ విలీనంపై
బీజేపీ అవాస్తవాలు

- వెట్టిచాకిరికి వ్యతిరేకంగా సాయుధ రైతాంగ పోరాటం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు

నవతెలంగాణ-బోధన్

తెలంగాణ విలీన దినోత్సవంపై బీజేపీ అవాస్తవాలు మాట్లాడుతూ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు అన్నారు. సోమవారం బోధన్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో తెలంగాణ విలీనంపై బుక్‌లెట్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని భారత యూనియన్‌లో విలీనం చేయటాన్ని, బిజెపి నాయకులు ఇది హిందూ, ముస్లిం మధ్య జరిగిన పోరాటంలో ముస్లిం రాజులను ఓడించి హిందువులు గెలిచినట్టుగా వక్రీకరణలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. వాస్తవంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కమ్యూనిస్టుల నాయకత్వంలో నిరంకుశత్వానికి, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా ఈ ప్రాంతంలో ఉన్న పేదలు, బడుగు, బలహీన వర్గాలు కుల మత ప్రాంతావిభేదాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడి నిజాం నవాబును ఎదిరించటంతో పాటు ఈ ప్రాంతంలో ఉన్న దొరలు భూస్వాములు చేస్తున్న వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పోరాటంతో 4000 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. దాని ఫలితంగా 10 లక్షల ఎకరాల భూములు పేదలకు పంచబడ్డాయని అన్నారు. అగ్రహాన్ని పసిగట్టిన నిజాం నవాబు భారత సైన్యాలకు లొంగిపోయారని అన్నారు. ఈ వాస్తవాలను వక్రీకరించటంతో పాటుగా ఈ ఉద్యమాన్ని నీరుగార్చటానికి విలీనమని, విమోచన అని, విద్రోహం అని ప్రచారం చేస్తూ ప్రజల త్యాగాన్ని కమ్యూనిస్టుల పోరాటాన్ని తక్కువ చేయటమే వివిధ పార్టీలు ప్రయత్నిస్తున్నాయని, దీనికి వ్యతిరేకంగా వాస్తవాలను వివరించటానికి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా బోధన్, నిజామాబాద్, ఆర్మూర్ ప్రాంతాల్లో ఈ నెల 15, 16, 17 తేదీలలో సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాలక పార్టీలు చేసే దుష్ప్రచారాన్ని ప్రజలు గ్రహించాలని సూచించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శంకర్ గౌడ్, వెంకటేష్, జిల్లా కమిటీ సభ్యులు ఏశాల గంగాధర్, నన్నేసాబ్, మేకల మల్లేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.



నీట మునిగిన వరి పంటలు పరిశీలన

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

నిజాంసాగర్ బ్యాక్ వాటర్‌తో మండలంలోని చీనూర్, వాడి, నాగిరెడ్డిపేట్ గ్రామాలలో నీట మునిగిన వరి పంటలను ఏడిఏ లక్ష్మీ ప్రసన్న సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నిజాంసాగర్ ఏఈ శివప్రసాద్‌తో మాట్లాడి నిజాంసాగర్ గేట్లను తెరిపించినట్లు ఆమె తెలిపారు. గేట్లు తెరవడం వల్ల బ్యాక్ వాటర్ తగ్గిపోతుందని ఆమె తెలిపారు. ఆమె వెంట ఏవో హరి వెంకట ప్రసాద్ ఉన్నారు.


ప్రశంసా పత్రం అందజేస్తున్న పోచారం శ్రీనివాస్

సమాజానికి మార్గదర్శి
ఉపాధ్యాయుడే..

- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు పోచారం

నవతెలంగాణ-నసురుల్లాబాద్(బాన్సువాడ)

విద్యార్థి వృత్తిలో, వ్యాపారంలో విజయం సాధించడానికి ఉపాధ్యాయుడు అందించే విద్య విద్యార్థి జీవితంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం బాన్సువాడ పట్టణంలోని రెడ్డి సంఘంలో నిర్వహించిన బాన్సువాడ, బీర్కూర్, నసురుల్లాబాద్ మండలాల ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ఆగ్రో సంస్థ చైర్మన్ కాసుల బాలరాజ్ ముఖ్య అతిథిగా విచ్చేసి మూడు మండలాల విద్యాధికారి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆగ్రో సంస్థ చైర్మన్ కాసుల బాలరాజ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, మనిషికి చదువు లేని బ్రతుకు శూన్యమని అన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుడు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం మాట్లాడుతూ.. ప్రతి మనిషికి మార్గదర్శి గురువేనని అన్నారు. మంచి జీవితాన్ని గడపడానికి నిజంగా పునాది వేసేది ఉపాధ్యాయుడేనని వివరించారు. తల్లిదండ్రుల తర్వాత అధిక ప్రాధాన్యత ఇచ్చేది గురువుకేనని అన్నారు. సమాజంలో మంచి మనుషులుగా, దేశానికి మంచి పౌరులుగా మారేందుకు సద్గురువు మనకు తోడ్పడతాడన్నారు. ఉపాధ్యాయుల ప్రశంసలు చాలా ముఖ్యమైనవి ఎందుకంటే ఉపాధ్యాయులు దేశంలో అత్యంత ముఖ్యమైన వ్యక్తులని, మనం వ్యాపారం, రాజకీయాలు, సమాజంలో చూసే ప్రతిదీ ఉపాధ్యాయులు అందించినవేనన్నారు. ఈ సందర్భంగా ఎంఈవో నాగేశ్వర్ రావు మాట్లాడుతూ.. బాన్సువాడ డివిజన్ పరిధిలో డివిజన్ విద్య శాఖ భవనం శిథిలావస్థకు చేరుకుందని, నూతన భవనం మంజూరు చేసి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లాలో 223 ఫిర్యాదులు

- నిజామాబాద్‌లో 109, కామారెడ్డిలో 114 వినతులు
- ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరించిన ఇరు జిల్లాల కలెక్టర్లు



నిజామాబాద్ సిటీ: ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ హనుమంత, ఇతర అధికారులు కామారెడ్డి: ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ అశీష్ సాంగ్వాన్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/కామారెడ్డి

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 109 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్ నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్‌కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజాభవన్ ప్రజావాణి 11వ తేదీకి వాయిదా..

తెలంగాణ ప్రభుత్వం ప్రజల అర్జీలను స్వీకరించేందుకు ప్రతీ మంగళవారం, శుక్రవారం మహాత్మ జ్యోతిబాపూలే ప్రజాభవన్, బేగంపేట, హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని బుధవారం (ఈ నెల 11వ తేదీ)కు వాయిదా వేసిందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో తేదీ 10.09.2024 మంగళవారం రోజున 16వ కేంద్ర ఆర్థిక సంఘంతో ముఖ్యమైన సమావేశాలు నిర్వహిస్తున్న కారణంగా.. మంగళవారం జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తేదీ 11.09.2024 బుధవారానికి వాయిదా వేశారని తెలిపారు. అర్జీదారులు ఈ మార్పును గమనించి, తేదీ 10.09.2024 మంగళవారానికి బదులుగా, తేదీ 11.09.2024 బుధవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ సూచించారు.

ప్రజావాణిలో 114 ఫిర్యాదులు..

కామారెడ్డి : కామారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 114 ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రజావాణిలో వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని మందిరంలో సోమవారం ప్రజల నుంచి ఫిర్యాదులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చిన ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. వచ్చిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులకు పంపి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మొత్తం 114 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. వీటిలో 56 రెవెన్యూ శాఖకు సంబంధించి ఫిర్యాదులు వచ్చాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జెడ్పి సీఈవో చందర్, డిపిఓ శ్రీనివాసరావు, డిఆర్డిఓ సురేందర్, మసూర్ అహ్మద్ అధికారులు పాల్గొన్నారు.

కొలిక్కివచ్చిన నామినేటెడ్ పదవుల పంచాయితీ

- నూడా చైర్మన్‌గా కేశ వేణు, మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ముప్ప గంగారెడ్డి ?


ముప్ప గంగారెడ్డి


కేశ వేణు

నవతెలంగాణ-కంఠేశ్వర్

10 సంవత్సరాల తర్వాత అధికారంలోకి వచ్చిన అధికార పార్టీ కాంగ్రెస్‌లో నేతలు నామినేటెడ్ పదవుల కోసం ఎదురుచూస్తున్న తీరు ఆసక్తిగా మారింది. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో ఖాళీగా ఉన్న పదవులను భర్తీ చేసేందుకు ప్రక్రియ మొదలై చర్చ కూడా జరిగినట్లు తెలిసింది. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా రంగంలోకి దిగి పదవుల పంచాయితీ కొలిక్కి తెచ్చారు. షబ్బీర్ అలీ, సుదర్శన్‌రెడ్డితో పాటు పలువురు అర్బన్ నేతలు సీఎంను కలిసి చర్చించారని ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా ఎవరెవరికి ఏ పోస్టు ఇవ్వాలనేది ఖరారు చేశారు. కీలకమైన నుడా చైర్మెన్‌గా అర్బన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ వేణుకు లైన్ క్లియర్ అయినట్టు తెలుస్తోంది. రెండు మూడు రోజుల్లో నియామక ఉత్తర్వులు వచ్చే అవకాశం ఉంది. అలాగే రూరల్ సెగ్మెంట్‌కు చెందిన శేఖర్ గౌడ్‌కు మార్కెట్ కమిటీ ఛైర్మెన్ ఇవ్వడానికి సూచన ప్రాయంగా అంగీకారం కుదిరినట్టు సమాచారం. శేఖర్‌కు మార్కెట్ కమిటీ ఇవ్వాలని పీసీసీ అధ్యక్షుడు మహేష్ సిఫారస్ చేశారని, అందుకు సీఎం రేవంత్ ఓకే అన్నారని సమాచారం. కానీ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, ముప్ప గంగారెడ్డికి ఇవ్వాలని పట్టు బడుతున్నట్టు తెలుస్తోంది. అలాగే రత్నాకర్‌కు రాష్ట్రస్థాయి కార్పొరేషన్‌లో సర్దుబాటు చేయడానికి సీఎం భరోసా ఇచ్చారని సమాచారం. మొత్తానికి అర్బన్‌లో నామినేటెడ్ పదవుల పంచాయితీ కొలిక్కి వచ్చింది. అయితే నరాల రత్నాకర్, శేఖర్‌గౌడ్‌కు సంబంధించి పోస్టులు ఇంకా క్లియర్‌గా తెలియాల్సి ఉంది.

మహిళలపై హింసకు
ముగింపు పలకాలి


- బాధితులందరికీ న్యాయం చేయాలి
- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్
- సిఐటియు ఆధ్వర్యంలో సంతకాల సేకరణ



నవతెలంగాణ-కంఠేశ్వర్

పశ్చిమ బెంగాల్‌లో డాక్టర్‌పై హత్యాచారం చేసిన మృగాలను కఠినంగా శిక్షించాలని, అలాగే రుద్రూర్ మండలంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో పాలిటెక్నిక్ మొదటి సంవత్సరం చదువుతున్న రక్షిత కుటుంబాన్ని న్యాయం చేయాలని, అదేవిధంగా పని ప్రదేశాలలో మహిళా కార్మికులకు రక్షణ కల్పించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో మహిళలపై హింసకు ముగింపు పలకాలని, బాధితులందరికీ న్యాయం జరగాలని, మహిళలందరికీ సమానత్వం గౌరవం, భద్రత కల్పించాలని, పని ప్రదేశాలలో వారికి రక్షణ కల్పించాలని సిఐటియు ఆధ్వర్యంలో నిజామాబాద్ వన్ జోన్ మున్సిపల్ కార్మికుల వద్ద సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. దేశంలో మహిళలు, పిల్లలపై పెరుగుతున్న క్రూరమైన హింస, సమాజంలో పని ప్రదేశాలలో మహిళలపై కొనసాగుతున్న వివక్షను చూసి భయాందోళన చెందుతున్నామన్నారు. మహిళలపై అన్ని రకాల వివక్ష, హింసను అంతం చేయడానికి, పని ప్రదేశాలలో మహిళలకు భద్రత కల్పించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ వైఖరిని మార్చుకొని మహిళలకు రక్షణ కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి విగ్నేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఆజాద్, మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అలీసాగర్ గేటు ఎత్తివేత



నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని తానాకాలాన్ రెవెన్యూ శివారులో గల అలీసాగర్ రిజర్వాయర్ గేటును నీటి పారుదల శాఖ అధికారులు ఎత్తివేసినట్టు నీటిపారుదల శాఖ ఏఈ రాజ్యలక్ష్మి తెలిపారు. ఆయకట్టు రైతుల పంటలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

ఓటర్ లిస్ట్ సిద్ధం చేయాలి

- ఇంచార్జి ఎంపీడీవో హెచ్.శ్రీనివాస్


మాట్లాడుతున్న ఇంచార్జి ఎంపీడీవో

నవతెలంగాణ-రెంజల్

ఈనెల 13 లోపు ప్రతి గ్రామంలోని ఓటర్ లిస్టులో మార్పులు చేర్పులు పూర్తిచేసి సిద్ధం చేయాలని ఇంచార్జి ఎంపీడీవో హెచ్.శ్రీనివాస్ గ్రామ కార్యదర్శులకు సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలోని పరిసరాల పరిశుభ్రతతో పాటు, మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఆయా గ్రామాలలోని ప్రధాన రోడ్లలో గుంతలు పూర్తి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రఫీ హైమద్, గ్రామ కార్యదర్శుల రాజేంద్రరావు, రాఘవేందర్ గౌడ్, శ్రీకాంత్, సలాం, రాజు, సునీల్ యాదవ్, భాస్కర్, రజిత, శిభ శబనం, మహబూబ్ అలీ, బి.రాణి, సిహెచ్.సాయిలు, నవీన్, శివ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ అశిష్ సాంగ్వాన్

రుణాల రెన్యూవల్ విషయంలో
అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

నవతెలంగాణ-కామారెడ్డి

పంట రుణమాఫీ జరిగిన రైతుల వ్యవసాయ రుణాలు రెన్యువల్ విషయంలో అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ ఛాంబర్‌లో బ్యాంకర్లు, వ్యవసాయ తదితర అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని బ్యాంకుల్లో ఏ మేర వ్యవసాయ రుణాలు రెన్యువల్ జరిగాయి, ఎంతమంది రుణాలు రెన్యువల్ కాకుండా ఉన్నాయో అనే విషయాలపై సమీక్షించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, డిసిసిబి బ్యాంకుల రెన్యువల్ శాతం మరింతగా పెంచాలని బ్యాంకర్లను కలెక్టర్ ఆదేశించారు. రుణమాఫీ జరిగిన రైతుల వ్యవసాయ రుణాల రెన్యువల్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 83 శాతం, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ 81 శాతం, కెనరా బ్యాంక్ 70 శాతం, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 40 శాతం, డిసిసిబి 39 శాతం మాత్రమే అభివృద్ధి సాధించాయని పేర్కొన్నారు. సొసైటీ వారీగా రుణమాఫీ వివరాలు, పంట రుణాల రెన్యూవల్స్ సమర్పించాలని జిల్లా సహకార అధికారిని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా, మండల వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు పంట రుణాల రెన్యువల్స్ విషయమై బ్యాంక్ బ్రాంచీలు వారీగా రైతులను ప్రోత్సహించాలని ఆదేశించారు. ఆధార్ నెంబర్ సరిచేసుకొనుటకు బ్యాంక్ నోడల్ అధికారులను సంప్రదించి సరిచేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆర్.తిరుమలప్రసాద్, ఎల్.డి.ఎం. బి.రవికాంత్, ఎస్బిఐ ఏజిఎం వి.చంద్రశేఖర్, డీఎం సండిల్య, డిసిసిబి, డిజిఎం సుమ మాల, ఇతర అధికారులు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

జనహిత గణేష్‌కు ప్రత్యేక పూజలు..

కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని జనహిత గణేష్ వద్ద జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినాయక చవితి ఉత్సవాలు శాంతియుతంగా ఆనందోత్సవాల మధ్య ప్రజలు కలిసి మెలిసి జరుపుకోవాలని ఉద్యోగులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జనహిత గణేష్ మండలి ప్రతినిధులు వెంకట్ రెడ్డి, సాయిరెడ్డి, సంతోష్ కుమార్, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

వివరాలు ఇచ్చేందుకు జంకుతున్న
ప్రథమ చికిత్స కేంద్రాలు

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో సుమారు 30కి పైగా ఆర్ఎంపి, పిఎంపి ప్రథమ చికిత్స కేంద్రాలున్నాయి. జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆర్ఎంపి, పిఎంపీల పూర్తి వివరాలు ఆయా మండలాలలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మెడికల్ అధికారికి అందజేయాలని ఆదేశించారు. ప్రతి మెడికల్ అధికారి మండలాలలో ఉన్న ప్రథమ చికిత్స కేంద్రాల వివరాలు సేకరించి వివరాలు వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో అందజేయాల్సి ఉంది. వివరాల కొరకు గత వారం రోజుల క్రితం భిక్కనూర్ పట్టణ కేంద్రంలో ప్రథమ చికిత్స కేంద్రాలను తనిఖీలు చేయగా కొందరు తమ వివరాలు అందించగా మరికొందరు చికిత్స కేంద్రాలను మూసేసుకొని వెళ్లిపోయారు. వారం రోజుల నుండి ప్రథమ చికిత్స కేంద్రాల వివరాలు అందించాలని మెడికల్ అధికారి వివరాలు కోరగా కేవలం 20 మంది ఆర్.ఎం.పి, పీఎంపీలు మాత్రమే వివరాలు అందజేసినట్లు సమాచారం. మిగతావారు వివరాలు అందించకపోగా తనిఖీల సమయంలో ప్రథమ చికిత్స కేంద్రాన్ని మూసేసుకొని వివరాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నట్లు సమాచారం. అర్హత లేని కొందరు ఆర్.ఎం.పి, పిఎంపి ప్రథమ చికిత్స కేంద్రాలు అని బోర్డులు పెట్టుకొని వైద్యం చేస్తున్న కారణంగా అర్హత ఉన్న ఆర్ఎంపి, పిఎంపీలకు మాయని మచ్చగా మారింది. మండల వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పూర్తిస్థాయిలో ప్రథమ చికిత్స కేంద్రాల నుండి నివేదికలు సేకరించి జిల్లా అధికారులకు అందజేస్తారా..?, తనిఖీల సమయంలో మూసేసుకొని తిరుగుతున్న ఆర్ఎంపి, పిఎంపి చికిత్స కేంద్రాలపై చర్యలు తీసుకుంటారా అనేది వేచి చూడాల్సి ఉంది.

బీసీల సదస్సు కరపత్రాల ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని కోర్టు బార్ అసోసియేషన్ వద్ద బీసీల సదస్సు కరపత్రాన్ని సోమవారం ఆవిష్కరించారు. నేడు పట్టణంలో జరిగే బీసీల సదస్సు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బీసీ జనసభ అధ్యక్షుడు రాజారామ్ యాదవ్ కోరారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ ఇంచార్జ్ దేగాం యాదగౌడ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తెడ్డు నర్సయ్య, న్యాయవాదులు కిష్టయ్య, ప్రవీణ్, అజిత్, రాములు, రాకేష్, మోహన్, సుభాష్, గణేష్, శ్రవణ్, వంశీ, నందిన్, కిరణ్, సంజీవ్ శ్రీకర్, తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న పలువురు

ఎలక్ట్రిసిటీ ఏఈకి సన్మానం

నవతెలంగాణ-మోపాల్

ఎలక్ట్రిసిటీ ఏఈగా బాబా శ్రీనివాస్ చేస్తున్న సేవలకు భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో సన్మానించారు. మండలకేంద్రంలో సోమవారం నిర్వహించిన జిల్లా మహాజన సభ సందర్భంగా ఏఈని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా భారతీయ కిసాన్ సంఘ కార్యదర్శి కొండల్ సాయిరెడ్డి మాట్లాడుతూ.. మండల కేంద్రంలో రైతులకు విద్యుత్ విషయంలో ఈ సమస్య వచ్చిన రాత్రి పగలు అని తేడా లేకుండా వారి సమస్యను తీర్చడంలో ముందుంటాడని తెలిపారు. కార్యక్రమంలో ఇందూరు అన్నమయ్య నరసింహారెడ్డి, సూర్యరెడ్డి, నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


ఏఈని సన్మానిస్తున్న పలువురు

ప్రైవేటు పాఠశాలల యూనియన్ కార్యదర్శికి సన్మానం

నవతెలంగాణ-బోధన్

బోధన్ మండల ప్రైవేట్ పాఠశాలల, కళాశాలల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సాలురా ప్రజ్ఞశ్రీ పాఠశాల కరస్పాండెంట్ మిద్దెల రాజును గ్రామస్తులు సోమవారం ఘనంగా సన్మానించారు. పూలమాలలు, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు కేజీ గంగారాం, శివకాంత్ పటేల్, కండెల సంజీవ్ కుమార్, లోక లక్ష్మణ్, గంటే వీరేష్, ముట్టెన్ ప్రకాష్ పాల్గొన్నారు

టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-భీంగల్ రూరల్

మండలంలోని రహత్ నగర్ గ్రామానికి చెందిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను మండల కాంగ్రెస్ నాయకులు హైదరాబాదులో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొదిరె స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట రమేష్, ఎస్సీ, ఎస్టీ సెల్ మండలాధ్యక్షులు అనంతరావు, గోపాల్ నాయక్, బిసి సెల్ మండల అధ్యక్షులు కొరడి రాజు వేముగంటి రాజేశ్వర్, అరిగెల జనార్ధన్, యువనాయకులు, దైడి సురేష్, మహమ్మద్ అబ్దుల్ జుబైర్, సయ్యద్ నవీద్ భాయ్, జిషన్, అద్నాన్, తదితరులు పాల్గొన్నారు.

టీపిసిసి అధ్యక్షుడుకి సన్మానం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా నిజామాబాద్ జిల్లాకు చెందిన బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్‌ను నియమించడంతో ఇందల్‌వాయి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సోమవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుల బొకే, శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఇందల్‌వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోత్కూరి నవీన్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ రూరల్ అధ్యక్షులు సంతోష్‌రెడ్డి, తిర్మన్‌పల్లి మాజీ ఎంపిటిసి చింతల కిషన్, సీనియర్ నాయకులు బోర్ రాజేందర్‌రెడ్డి, లారీ గంగారెడ్డి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

మానసిక వికలాంగులకు ఫిజియోథెరపీ


ఫిజియోథెరపీ చేస్తున్న వైద్యులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

తెలంగాణ సమగ్ర శిక్ష అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఉన్న ప్రత్యేక విద్యా వనరులు కేంద్రంలోని భవిత సెంటర్లో ఫిజియోథెరపీ క్యాంపు శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రత్యేక అవసరాల విద్యా వనరుల కేంద్రంలో జరిగే ఫిజియోథెరపి కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించే క్యాంపులు మానసిక వికలాంగుల తల్లిదండ్రులు వినియోగించుకుని వారికి ఉపయోగపడే విధంగా ఫిజియోథెరపిని నేర్పించాలని అన్నారు. కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్ ఉపాధ్యాయులు స్వామి, పద్మజ, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికులకు పర్మినెంట్ చేయాలి : ఐఎఫ్‌టీయూ


మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను, మూడు క్రిమినల్ చట్టాలను రద్దు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్లతో ఈ నెల 13 నిర్వహించే ప్రాంతీయ సదస్సును విజయవంతం చేయాలని రాష్ట్ర అద్యక్షులు దాసు, ప్రధాన కార్యదర్శి జేపి గంగాధర్‌లు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఘన్పూర్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ ప్రాంతీయ సదస్సు నిజామాబాద్ నగరంలోని పోచమ్మగల్లి చౌరస్తా వద్ద ముదిరాజ్ సంఘం ఫంక్షన్ హాల్‌లో ఉంటుందన్నారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో భానుచందర్, దాల్మకి పోశెట్టి, జిల్లా నాయకులు అబ్దుల్, సుధాకర్, తదితరులు ఉన్నారు.

పరీక్షల ఫీజు తేదీ వివరాల వెల్లడి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో సెప్టెంబర్, అక్టోబర్ 2024లో నిర్వహించనున్న ఎంఎడ్ రెండవ, సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫీజును ఈనెల 13 వరకు చెల్లించాలని, 100 రూపాయల అపరాధ రుసుంతో 19 సెప్టెంబర్ వరకు చెల్లించవచ్చని తెలంగాణ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణాధికారిని ప్రొఫెసర్ డాక్టర్ ఎం.అరుణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో పొందుపరచడం జరిగిందని తెలిపారు.

వినాయక మండపాల వద్ద అన్నదానం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం పలు వినాయక మండపాల వద్ద పెద్ద ఎత్తున అన్నదాన వితరణ కార్యక్రమాలను నిర్వహించారు. మండల కేంద్రంలో 2006-07 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద, ఉప్లూర్‌లో ముదిరాజ్ సంఘం వద్ద, కోనాపూర్‌లో మున్నూరు కాపు (పటేల్) సంఘం వద్ద అన్న వితరణ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అంకోజి అంకిత్, గంగాధర్, ఊట్నూరి బాలు, నరేష్, మడ్డి రాఘవ, బాలకిషన్, జిల్లా రాకేష్, గోపి, ఆయా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్యలే శరణ్యం కాదు..

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

సమస్యలకు పరిష్కారమే లేదన్నట్టుగా మానసిక ఆందోళనకు గురై ఆత్మహత్యలకు పాల్పడడం సరికాదని డాక్టర్ రవితేజ అన్నారు. ప్రపంచ అత్మహత్యల నివారణ దినోత్సవం పురస్కరించుకొని నిజామాబాద్ నగరంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మానసిక వైద్య నిపుణులు డాక్టర్ రవితేజ, డిఎంఓ డాక్టర్ తుకారాం రాథోడ్, డిహెచ్ఓ అధికారిని స్వామి సులోచన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ ఫయిముద్దీన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవితేజ మాట్లాడుతూ మానసిక సమస్యలకు పరిష్కారం ఉంటుందని ఎవరు కూడా ఒత్తిళ్లకు లోనై తమ నిండు జీవితాలను బలి చేసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. మానసిక వొత్తిళ్లను తగ్గించుకోవడానికి, జ్ఞాపక శక్తిని పెంపొందించుకోవడానికి మార్గాలను సూచించారు.

రోజువారి కార్యక్రమాలు, కళాశాలలో పరీక్షలకు సిద్ధం కావడం, చదివినది గుర్తు లేకపోవడం, ఎవరైనా అవమానకరంగా గేలిచేసిన ఆత్మహత్యమే శరణ్యం అని భావించడం సరికాదని అన్నారు. తమ భవిశ్యత్ ను తీర్చిదిద్దుకునేందుకు ఎన్నో అవకాశాలు ఉంటాయని దీనికి ప్రభుత్వం కూడా వైద్య శాఖ సహకరిస్తుందని అన్నారు. యోగ, ధ్యానం తో మానసికంగా ఒత్తిళ్లను, ఎలాంటి ఇబ్బందులనైనా జయించవచ్చు అని అన్నారు. మానసిక ఇబ్బందులకు గురై ఏమి చేయాలోతోచని వారు 14416 టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించవచ్చని తెలియజేశారు.

డాక్టర్ తుకారం రాథోడ్ మాట్లాడుతూ విద్యార్థులు రోడ్డుపై తయారు చేసే జంక్ ఫుడ్ లను, నూనెల్లో వేయించిన, ఎక్కువ రోజులు నిలువ ఉంచిన ఆహార పదార్థాలను తినకూడదని సూచించారు. పండ్లు కూరగాయలు, వేడి పదార్థాలను మాత్రమే భుజించి తమ ఆరోగ్యాలను పరిరక్షించుకోవాలని సూచించారు. డిహెచ్ఈ అధికారిని స్వామి సులోచన మాట్లాడుతూ విద్యార్థులు, యువతులు తమ స్వీయ రక్షణకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని అన్నారు. సెల్ ఫోన్, సామాజిక మాధ్యమాలు ఇతర ప్రలోభాలకు గురై నష్టపోతున్నారని అన్నారు. వాటిని ఎదుర్కొనేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని తెలిపారు. జ్ఞాపక శక్తిని పెంచుకునే మార్గాలను సూచించారు. మానవ అక్రమ రవాణా, మంచి స్పర్శ, చెడు స్పర్శ, డ్రగ్ అబ్యూస్, బ్యాలెన్స్ డైట్, సురక్షిత డ్రింకింగ్ వాటర్, అనీమియా, బాలికల విద్యాభ్యాసం ప్రాముఖ్యత, ఆరోగ్యకరమైన అలవాట్లు, సీజనల్ వ్యాధులు తదితర విషయాల గురించి అవగాహన కల్పించారు. కళాశాల స్థాయి విద్యార్థినులు తమ తల్లిదండ్రుల సూచనలను, అధ్యాపకుల బోధనలను సద్వినియోగం చేసుకుంటూ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల విద్యార్థునులతో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైద్యులు


పాల్గొన్న విద్యార్థులు


కంఠేశ్వర్: కాళోజి విగ్రహానికి పూలమాల వేస్తున్న బ్రాహ్మణ సంక్షేమ సంఘం సభ్యులు


కమ్మర్‌పల్లి: కాళోజి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పలువురు

ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి

నవతెలంగాణ-కంఠేశ్వర్/కమ్మర్‌పల్లి

కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని గాజులపేట్‌లోగల కాళోజి నారాయణరావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కిరణ్ దేశ్‌ముఖ్ మాట్లాడుతూ.. బ్రాహ్మణ ముద్దు బిడ్డ ప్రజాకవి కాళోజి నారాయణరావు తెలంగాణ యాస, భాషను ప్రపంచం అంతా చాటి చెప్పిన మహాకవి అని అన్నారు. పుట్టుక నీది.. చావు నీది.. బతుకంత దేశానిది అని చాటి చెప్పిన మహనీయుడు కాళోజి నారాయణరావు అని కొనియాడారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి రొట్టె సురేష్ శర్మ, కోశాధికారి పుల్కల్ రమేష్, సంఘం సభ్యులు మెడిచర్ల శ్రీనాథ్ రాజు, లక్ష్మణ్ వైరాగర్, జనగామ చంద్రశేఖరశర్మ, అప్పాలకిష్టయ్య, ఘనాపాటి మధుసూదనశర్మ, మోహన్ శర్మ, జగన్, తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి : పుట్టుక నీది.. చావు నీది.. మధ్యలో బతుకంతా ఈ దేశానిదీ అంటూ నినదించిన తెలంగాణ ప్రజాకవి కాళోజి నారాయణరావు 110వ జయంతి ఐకెపి ఉద్యోగులు ఘనంగా నివాళి అర్పించారు. సోమవారం మండల కేంద్రంలోని మండల మహిళా సమైక్య కార్యాలయం వద్ద తెలంగాణ సెర్ప్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, మండల ఎపిఎం కుంట గంగాధర్ ఆధ్వర్యంలో ఐకేపీ సిబ్బంది కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుంట గంగాధర్ మాట్లాడుతూ.. తెలంగాణ యాసకు అప్పటి ఆదరణ లేని సమయంలోనే మన యాసను సైతం ప్రత్యేక భాషగా గుర్తించే స్థాయికి తీసుకువచ్చిన ప్రజాకవి కాళోజిని స్మరించుకోవడం అంటే తెలంగాణ భాషను గౌరవించుకోవడమేనన్నారు. కార్యక్రమంలో సెర్ప్ ఆడిట్ బృందం సభ్యులు భోజన్న, జనార్దన్, సీనియర్ సిసి రవికుమార్, అలేఖ్య, అనసూయ, ధనలక్ష్మి, వివోఏలు, అటెండర్ సత్తెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కుటుంబానికి అండగా ఉంటాం

- ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండలంలోని బల్లారెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం ప్రమాదవశాత్తు చెక్‌డ్యామ్‌లో పడి మృతి చెందిన కాంగ్రెస్ కార్యకర్త గుర్రాల ప్రశాంత్ అంత్యక్రియల్లో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సోమవారం పాల్గొన్నారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులకు అడిగి తెలుసుకుని వారికి మనోధైర్యం కల్పించి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఎన్నికల సమయంలో ప్రశాంత్ చాలా కష్టపడి కాంగ్రెస్ పార్టీకి ఓట్లను వేయించారని అన్నారు. ప్రశాంత్ లేనిలోటు తీర్చలేనిదని ఒక మంచి యువ కార్యకర్తను పార్టీ కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్, డిసిసి డెలిగేట్ సుధాకర్, వెంకట్‌రెడ్డి, ఎన్ఎస్‌యుఐ రూరల్ కన్వీనర్ ఆశిష్, కర్స మోహన్, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



ఎల్‌ఓసి అందజేత

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని చౌట్‌పల్లి గ్రామానికి చెందిన బాధితురాలు పొడేటి గంగ లక్ష్మికి ప్రభుత్వం రూ.2లక్షల 75వేల ఎల్‌ఓసి మంజూరు చేసింది. గంగ లక్ష్మికి మెదడులో రక్తం గడ్డ కట్టడంతో ఆపరేషన్ కోసం ఆసుపత్రిలో చేరారు. వైద్యం కోసం పెద్ద మొత్తంలో ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలపడంతో వైద్య ఖర్చులకోసం ఆర్థిక సహాయం నిమిత్తం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్‌ను సంప్రదించారు. వెంటనే స్పందించిన ఆయన ప్రభుత్వం నుంచి బాధితురాలు పొడేటి గంగ లక్ష్మి వైద్యం కోసం రూ.2లక్షల 75వేల ఎల్‌ఓసి మంజూరు చేయించారు. దాని ఎల్‌ఓసి పత్రాన్ని సోమవారం చౌట్ పల్లిలో బాధితురాలు ఇంటికి వెళ్లి భర్త పొడేటి రాజేశ్వర్‌కు సునీల్ యువసేన నాయకులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, కే.రాజేందర్, ఆవారి సత్యం, బాలయ్య, రాజేష్, ఆనంద్, ప్రదీప్, రిత్విక్, గణేష్, రాజేందర్, శంకర్, సుర స్వామి, నవీన్, అంజన్న, తదితరులు పాల్గొన్నారు.


ఎల్‌ఓసిని అందజేస్తున్న పలువురు

కస్తూర్బా పాఠశాలలో కంటి పరీక్షలు


విద్యార్థులకు కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

నవతెలంగాణ-ఏర్గట్ల

మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో ఆర్‌బీఎస్ కె వైద్య బృందం, డాక్టర్ రాజేశ్వర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలను, సాధారణ వైద్య పరీక్షలను నిర్వహించారు. విద్యార్థులకు కండ్లు, ఆరోగ్యం గురించి తగు సలహాలు, సూచనలు అందజేశారు. ఇందులో భాగంగా ఎస్ఓ సంధ్యారాణి, వైద్యులు, పాల్గొన్నారు.

11న అండర్-19 టేబుల్ టెన్నిస్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఈనెల 11న ఉదయం 11 గంటలకు నిర్వహించే జిల్లా స్థాయి అండర్ 19 టేబుల్ టెన్నిస్ క్రీడా పోటీల్లో పాల్గొన దలచిన పాఠశాల, జూనియర్ కళాశాల స్థాయి విద్యార్థులు హాజరు కావాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపూడి రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ ఆఫీసర్స్ క్లబ్‌లో నిర్వహించే ఈ పోటీలకు నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లా విద్యార్థిని, విద్యార్థులు బోనోఫైడ్‌తో హాజరు కావాలని తెలిపారు.

బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుల ఎంపిక


బాల్ బ్యాడ్మింటన్ క్రీడాలకు ఎంపికైన క్రీడాకారులు

నవతెలంగాణ-ఆర్మూర్

తెలంగాణ రాష్ట్ర సంఘం ఆదేశానుసారం సోమవారం జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం ఆధ్వర్యంలో విజయ్ హైస్కూల్ ఉమ్మడి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుల ఎంపిక నిర్వహించారు. ఈ ఎంపికలకు నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల నుంచి బాలురు 50, బాలికలు 40 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో నుంచి ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులకు శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిక్షణ శిబిరంలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ఈనెల 14 నుంచి 15 వరకు కూకట్‌పల్లి రమ్య గ్రౌండ్స్ సికింద్రాబాద్‌లో జరిగే 43వ తెలంగాణ రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలకు నిజామాబాద్ జిల్లా జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షులు మానస గణేష్, ప్రధానోపాధ్యాయురాలు కవిత, సంఘం ప్రధాన కార్యదర్శి బి.శ్యామ్ కోశాధికారి రాజేశ్వర్, సంఘ సభ్యులు సురేష్, గీత, వ్యాయామ ఉపాధ్యాయులు నరేంద్ర చారి, మాధురి, సాయిలు, సాయినాథ్, యాసీన్, తదితరులు పాల్గొన్నారు.

సివిల్ జడ్జిని అభినందించిన రిజిస్ట్రార్


బుక్స్ అందజేత

నవతెలంగాణ-డిచ్‌పల్లి

డాక్టర్. ఎం. రాధాకృష్ణ చౌహాన్ తాను చదువుకున్న యూనివర్సిటీలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి యూనివర్సిటీ లైబ్రరీకి ఇండియన్ ఎకానమీ, తెలంగాణ ఎకానమీ, భారతదేశ చరిత్ర సంస్కృతి, అర్థమెటిక్, రీజనింగ్ జనరల్ ఇంగ్లీష్, జనరల్ స్టడీస్ లాంటి విలువైన పుస్తకాలను సోమవారం అందజేశారు. గతంలో డాక్టర్ రాధాకృష్ణ చౌహాన్ తెలంగాణ యూనివర్సిటీ న్యాయ శాస్త్ర విభాగంలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. ప్రస్తుతం సంగారెడ్డి కోర్టు సివిల్ జడ్జిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రాధాకృష్ణ చౌహాన్‌ను రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.యాదగిరి అభినందించి దాతలు మరింతమంది ముందుకు వచ్చి లైబ్రరీకి మరిన్ని పుస్తకాలు అందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ సత్యనారాయణ, కాంపిటీటివ్ సెల్ డైరెక్టర్ డాక్టర్ రమణాచారి పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
మంగళవారం | సెప్టెంబర్ 10, 2024 | www.navatelangana.com

దోమల నివారణ మందు పిచికారీ

నవతెలంగాణ-వర్ని(చందూర్)

విష జ్వరాలు ప్రబలకుండా మండలంలోని ఘన్‌పూర్ గ్రామంలో స్పందన వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో దోమల మందు నివారణకు పిచికారీ చేయించారు. సీజనల్, అంటు వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యక్షులు గంగాధర్, వ్యవస్థాపకులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు బి.సాయిలు, కార్యదర్శి టి.సాయిలు, బి.మల్లేష్, యం.రవి, గ్రామపంచాయతీ కార్యదర్శి వనజ, సిబ్బంది తదితరులున్నారు.


అవగాహన కల్పిస్తున్న స్పందన వెల్ఫేర్ సొసైటీ సభ్యులు

అద్దె భవనంలో అంగన్వాడీ కేంద్రం

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ ఉమ్మడి మండలంలోని నూతనంగా ఏర్పడిన డోంగ్లి మండల కేంద్రంలో ఒక అంగన్వాడి సెంటర్‌కు భవన నిర్మాణం సెంటర్ ఏరియాలో కాకుండా దూర ప్రాంతంలో నిర్మించడంతో ప్రస్తుతం అంగన్వాడీ కేంద్రం అద్దె భవనంలోనే కొనసాగుతుంది. డోంగ్లి మండల కేంద్రంలో రెండు అంగన్వాడీ కేంద్రాలున్నాయి. ఒక సెంటర్ బస్టాండ్ ఏరియాలో కొనసాగే దానికి సెంటర్ బిల్డింగ్ ఎక్కడో దూర ప్రాంతంలో నిర్మించారని, ఇక్కడి పిల్లలు ఆ ఏరియాకు వెళ్లలేని పరిస్థితి ఉండటం బిల్డింగు లేక వసతులు లేని అద్దె భవనాలలో కొనసాగిస్తున్నట్టు అంగన్వాడీ టీచర్ ఆవేదన వ్యక్తం చేశారు. బిల్డింగు నిర్మాణం చేపట్టడానికి స్థలం లేక ఎక్కడో ఒకచోట నిర్మించి వదిలిపెట్టారని, అక్కడికి పిల్లలు రాని పరిస్థితి ఉందని తెలిపారు. సంవత్సరాల కాలంగా అద్దె భవనంలోనే అంగన్వాడి సెంటర్ కొనసాగిస్తున్నామని వివరించారు.


అద్దె భవనంలో కొనసాగుతున్న అంగన్‌వాడీ

కాళోజీ స్ఫూర్తితో కవితలు రాయాలి


కామారెడ్డి: కాళోజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్, తదితరులు


బిచ్కుంద: మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ అశోక్


నిజాంసాగర్: కాళోజీ చిత్రపటానికి నివాళి..

- ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం
- కాళోజీ నారాయణరావు జయంతి
- నివాళులర్పించిన పలువురు

నవతెలంగాణ-విలేకరుల బృందం

కాళోజి స్ఫూర్తితో కవితలు రాయాలని పలువురు అన్నారు. తెలంగాణ భాషా దినోత్సవ సందర్భంగా కాళోజి జయంతి ఉత్సవాలను పలుచోట్ల సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కాళోజీ సేవలు మరువలేనివి..

కామారెడ్డి : కవి కాళోజీ నారాయణరావు సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కాళోజీ నారాయణరావు జయంతి వేడుకల సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా యువజన క్రీడల శాఖ, ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం కాళోజీ చిత్ర పటానికి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ రాజారాం, డీవైఎస్ఓ జగన్నాథం, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, డిపిఓ శ్రీనివాస్ ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

జీవితాన్ని అంకితం చేసిన ప్రజాకవి..

తెలంగాణ యాస భాష, అస్తిత్వం తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేసిన ప్రజాకవి, తెలంగాణ సాంస్కృతిక సారథి కాళోజి నారాయణరావు అని మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ కోసం మాట్లాడిన వ్యక్తి అని ఆమె అన్నారు.

రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో..

1964 తెలంగాణ ఉద్యమంలో పాల్గొని తెలంగాణ ఏర్పాటు కావాలని మొదటిగా కోరిన వ్యక్తి కాళోజి నారాయణరావు అని రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి అధ్యక్షులు పి.నరసింహారెడ్డి అన్నారు. శ్రీ కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ తెలుగు భాషా దినోత్సవాన్ని కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ గంజి పాఠశాలలో కామారెడ్డి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు భాషకు ఎలలేని సేవ చేశారని, సామాజిక సమస్యలపై, తెలుగు భాష ఉన్నతి, తెలుగు భాష యాస ప్రాసకు కృషి చేశారని ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు తెలుగు భాషాపైన ఉపన్యాసాలు, వ్యాసరచన, కార్యక్రమాలు నిర్వహించారు. వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి కృష్ణ హరి, తెలుగు భాష ఉపాధ్యాయులు రాజేందర్, శైలజ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

బిచ్కుంద : తెలుగు విభాగం ఆధ్వర్యంలో కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలంగాణ భాష దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రిన్సిపాల్ అశోక్ మాట్లాడుతూ.. తెలంగాణ యాస, తెలంగాణ భాషకు వన్నెతెచ్చిన వ్యక్తి అని, ప్రజా సమస్యలను తన సమస్యలుగా భావించి, సామాజిక చైతన్యం కల్పించిన మహనీయుడు కాళోజి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.వెంకటేశం, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా.రమేష్ బాబు, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

మద్నూర్ : 'ఎవని భాషను వాడు రాయాలె. మాట్లాడాలె.' అన్న కాళోజీ మాతృభాషా స్ఫూర్తి.. తెలంగాణ సాంస్కృతిక ఉద్యమానికి కాళోజి దిక్సూచి అని మద్నూర్ తహసీల్దార్ ఎండి ముజీబ్ అన్నారు. ప్రజా కవి, పద్మ విభూషణ్ శ్రీ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆ ప్రేరణతో తెలంగాణ యాస, భాష ఉద్యమ సమయంలో దాని ప్రాధాన్యత పెరిగి ఎంతోమంది కవులు, కళాకారులు బయటకు వచ్చారని గుర్తు చేశారు. భవిష్యత్‌లో మన తెలంగాణ సంస్కృతిని, భాష, యాస గౌరవాన్ని కాపాడేందుకు కవులు, రచయితలు కృషి చేయాలని ఆకాంక్షించారు. మండల ప్రజలకు తెలంగాణ భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిఒ వెంకట నర్సయ్య, గిర్దవార్ శంకర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నిజాంసాగర్ : మండల కేంద్రంలోని జవహర్‌లాల్ నవోదయ విద్యాలయంలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ భాషా దినోత్సవ సందర్భంగా కాళోజీ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.సత్యవతి మాట్లాడుతూ.. విద్యార్థులు కాళోజి రచనల స్ఫూర్తితో సామాజిక సమస్యలపై స్పందించి కవితలు రాయాలని ఆమె అన్నారు. ఈ సందర్భంగా తెలుగు అధ్యాపకుడు వివేకానంద నాయుడు మాట్లాడుతూ.. జీవితమే ఉద్యమంగా ఉద్యమమే జీవితంగా పెనవేసుకుని పోయిన విశిష్ట వ్యక్తి కాళోజి అని ఆయన అన్నారు. అనంతరం రవి నాయకు కెమిస్ట్రీ అధ్యాపకుడు మాట్లాడుతూ.. అన్యాయాన్ని ఎదిరించిన వాడే నాకు ఆరాధ్యుడు అనడం కాళోజీకే చెల్లిందని ప్రజల భాషలో ప్రజా కవిత్వాన్ని వెలువరించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నవోదయ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దోమకొండ : తెలంగాణ ఆత్మ కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని దోమకొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎంతగానో కాళోజీ కృషి చేశారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ సంజయ్ రావు, పర్యవేక్షకులు మనోహర్, ఏపీఓ రజనీ, సీనియర్ అసిస్టెంట్ మానిక్‌రావు సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ


బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని ధర్మరావుపేట్ గ్రామ బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్త మహమ్మద్ అయాన్ తండ్రి మహమ్మద్ అజీజ్ అనారోగ్యంతో కొన్ని రోజుల క్రితం చనిపోవడంతో స్థానిక నాయకులచే సమాచారం తెలిసిన ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ బాధిత కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట మండల నాయకులు, మాజీ జడ్పీ కోఆప్షన్ మొయినుద్దీన్, మాజీ జెడ్పీటీసీ నర్సింలు, మాజీ జెడ్పీటీసీ, బి.ఆర్.ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, గ్రామ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, జనార్ధన్ రెడ్డి, కుమ్మరి లింగం, గాండ్ల రవీందర్, బాల్‌రెడ్డి, నర్సారెడ్డి, ఉమర్, భూపతి తదితరులు పాల్గొన్నారు.

గణేష్ మండపాల వద్ద అన్నదానం


అన్నదానం నిర్వహిస్తున్న అంబేద్కర్ యువజన సంఘం

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని ఆయా గ్రామాలలో నెలకొల్పిన గణేష్ మండపాల వద్ద, దాతల మండపాల నిర్వాహకుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలను సోమవారం నిర్వహించారు. ఎడపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండపం నిర్వాహకులు డల్లా సురేష్, మొద్దోళ్ల సురేష్, బూడిది గంగాధర్, సుబ్బు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయం వద్ద..

మండల కేంద్రంలో గల ఎల్లమ్మ ఆలయం వద్ద ఎడపల్లి గ్రామానికి చెందిన బెల్లిడియా పెద్ద లక్ష్మణ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

సబ్ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులు


సబ్ కలెక్టర్‌ను కలిసిన ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులు

నవతెలంగాణ-బోధన్

బోధన్ సబ్ కలెక్టర్‌గా నియమితులైన వికాస్ మహతోను బోధన్ మండల ప్రైవేట్ పాఠశాలల, కళాశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతినిధులు బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆయనను సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి మిద్దెల రాజు, కోడలి కిషోర్, చక్రవర్తి, శ్రీనివాసరావు, రాధాకృష్ణన్, చౌడరెడ్డి తదితరులున్నారు.

గొర్రెలకు, మేకలకు పీపీఆర్ టీకాలు వేయించాలి


టీకాలు ఇస్తున్న డాక్టర్ సంతోష్

నవతెలంగాణ-పిట్లం

గొర్రెలు, మేకలకు రైతులు పిపిఆర్ టీకాలు వేయించాలని వెటర్నరీ డాక్టర్ సంతోష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంతో పాటు చిల్లర్గి గ్రామాలలో పిపిఆర్ టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిల్లర్గి, పిట్లం గ్రామాలలోని 2045 గొర్రెలకు, 657 మేకలకు పిపిఆర్ టీకాలు వేసినట్టు వివరించారు. నేటి నుంచి మండలంలోని ప్రతి గ్రామాలలో పిపిఆర్ కార్యక్రమాన్ని రెండు బృందాలుగా ఏర్పడి పశుసంవర్ధక సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. గొర్రెలు, మేకలు కలిగిన రైతులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని పశుసంవర్ధక శాఖకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్, గోపాల మిత్ర, రైతులు పాల్గొన్నారు.

ఐదేండ్లుగా అన్నదానం


అన్నదానం చేస్తున్న దంపతులు

నవతెలంగాణ-బోధన్

వినాయక చవితి పండగను పురస్కరించుకుని సాలూర గ్రామానికి చెందిన భక్తుడు లక్ష్మణ్‌గౌడ్ - లక్ష్మీ దంపతులు గత ఐదేండ్లుగా సాలూర సాయి నగర్‌లోని సాయిబాబా మందిరం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా దంపతులు సాయిబాబా మందిరంలో ప్రతిష్ఠించిన సాయి గణేష్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మణ్‌గౌడ్ దంపతులు మాట్లాడుతూ తమ కాలనీలో సాయిబాబా మందిరం వద్ద ప్రతి సంవత్సరం వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు అందులో భాగంగా ప్రతి సంవత్సరం అన్నదానం చేపడుతున్నామని తెలిపారు. ఈ వినాయక చవితి వేడుకల్లో గ్రామస్తులు ప్రతిరోజు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోవిందగౌడ్, లైబ్రరీ అధ్యక్షులు స్వామి గౌడ్, సొక్కం రవి, రాజు, సాయిలు, వాటర్ ప్లాంట్ లక్ష్మణ్ గౌడ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

విద్యార్థి స్థాయికి తగ్గట్టుగా విద్య బోధన చేయాలి

నవతెలంగాణ-నిజాంసాగర్


మాట్లాడుతున్న మండల నోడల్ అధికారి తిరుపతి రెడ్డి

విద్యార్థి స్థాయికి తగ్గట్టుగా విద్య బోధన చేపట్టాలని మండల నోడల్ అధికారి తిరుపతిరెడ్డి అన్నారు. నిజాంసాగర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాల కాంప్లెక్స్‌లో పాఠశాల సముదాయాల సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయుడు విద్యార్థి చదివే తరగతికి అనుగుణంగా తన స్థాయిని తగ్గించుకొని విద్యాబోధన చేయాలన్నారు. ఒకటవ తరగతి రెండవ తరగతి విద్యార్థులకు సరళ పదాలు, గుణింతాలు స్పష్టంగా వచ్చే విధంగా వారికి విద్యాబోధన చేయాలని సూచించారు. ప్రాథమిక స్థాయిలో సరైన విద్య బోధన చేయిస్తే వారి భవిష్యత్తు సక్రమంగా ఉంటుందని ఉన్నత విద్యను అభ్యసించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోవడం జరగదని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధులు చేయాలన్నారు. అలాగే పాఠశాలలో నిర్వహించిన బేస్ లైన్ టెస్ట్‌కు సంబంధించిన రిజల్ట్‌ను ఆన్‌లైన్ చేయాలని సూచించారు. తరగతి గదిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేకమైన విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులకు ఆయన సూచించారు. ఎఫ్ఏ 1 సెప్టెంబర్‌లో నిర్వహించి దానిని తప్పకుండా ఆన్‌లైన్ చేయాలని సూచించారు. అనంతరం నిజాంసాగర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎన్.రామచందర్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు. ఎఫ్ఎల్ఎన్‌లో భాగంగా విద్యార్థులకు విద్యాబోధన అందించాలన్నారు. అనంతరం నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్ష పత్రాలపై చర్చ నిర్వహించారు. అచ్చంపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు విధిగా ఎఫ్ఆర్ఎస్ ఆన్‌లైన్ చేయాలని, మధ్యాహ్న భోజనానికి సంబంధించిన అంశాలను సంబంధిత యాప్‌లో పొందుపరచాలని తెలిపారు. ఇప్పటివరకు ఫేస్ రికగ్నిజేషన్ యాప్‌లో జిల్లాలో మొదటి స్థానంలో మన మండలం నిలుస్తున్నందుకు ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే ప్రతిరోజు ఉదయం 10 గంటలలోపు ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ తీసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సిఆర్పిలు బి.శ్రీధర్‌కుమార్, పి.నర్సింలు, వరలక్ష్మి, నిజాంసాగర్, అచ్చంపేట కాంప్లెక్స్‌లకు సంబంధించిన అన్ని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫాగింగ్ యంత్రంతో దోమల నివారణ సాధ్యం

- ఎంపీడీవో శంకర్ నాయక్

నవతెలంగాణ-ఎడపల్లి

వర్షాకాలం దృష్ట్యా ఇటీవల కురుస్తున్న జోరు వర్షాలకు మురికి కాలువలలో దోమలు విజృంభిస్తున్నాయని, వాటి నివారణకు ఫాగింగ్ యంత్రం, ఎలక్ట్రానిక్ స్ప్రే పంపుతో పిచికారీ చేయడం వలన దోమలను నివారించవచ్చునని ఎడపల్లి ఎంపీడీవో శంకర్ నాయక్ అన్నారు. ఇటీవల జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ ఎడపల్లి మండల కేంద్రంలో ఉన్న డంపింగ్ యార్డ్‌ను సందర్శించిన నేపథ్యంలో ఎంపీడీవోకు పలు సలహాలు సూచనలు చేశారు. మండల పరిషత్ కార్యాలయం నుండి 17 గ్రామ పంచాయతీలకు మూడు బస్తాల బ్లీచింగ్ పౌడర్‌తో పాటు దోమల నివారణ కొరకు ఫాగింగ్ మిషన్, (స్ప్రే పంపు)లను గ్రామపంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. యంత్రం మిషన్ వాడే విధానాన్ని మండల పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, సిబ్బందికి వివరించారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు తప్పకుండా మంచినీటి ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్‌తో శుభ్రం చేయించాలన్నారు. దోమల నివారణకు ఫాగింగ్ యంత్రం (స్ప్రే పంపు)తో పిచికారీ చేయించాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ యూనియన్ ఎడపల్లి మండల అధ్యక్షులు ఉదయ భాస్కర్, రాములు, సాయికుమార్, గంగాధర్, శ్రీనివాస్, నాగరాజు, ప్రేమ్‌దాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


యంత్రాలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

పెరిగిన ఓపీ రోగుల సంఖ్య

నవతెలంగాణ-మద్నూర్

వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులతో రోగుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. మద్నూర్ మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రభుత్వ ఆసుపత్రికి అవుట్ పేషెంట్ల సంఖ్య క్యూ కడుతున్నారు. రోగులకు ఆసుపత్రి వైద్యులు తగిన విధంగా వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు అవుట్ పేషెంట్లకు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియజేస్తున్నారు. అత్యధికంగా జ్వరాల బారిన పడుతున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. తాగేనీరు, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేస్తున్నారు. వాతావరణంలో మార్పులతోనే జ్వరాలు వస్తున్నాయని వర్షాకాలంలో జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.


ఆస్పత్రిలో రోగుల క్యూ..

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-ఎడపల్లి

మల్లారం గ్రామం శివారులోని శ్రీ శివాలయ వ్యవస్థాపకులు శ్రీ పిట్ల కృష్ణ మురళి మహారాజ్ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహంలో ఉన్న బాలురకు యువ భక్తులు, అరటి పండ్లు పంపిణీ, నోట్ పుస్తకాలు, పెన్నులను బహుకరించారు. అనంతరం వడ్డేపల్లి గ్రామంలో పిట్ల కృష్ణ మురళి మహారాజ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వడ్డేపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బాలబాలికలకు నోట్ పుస్తకాలతో పాటు పెన్నులను అందజేశారు. కార్యక్రమంలో స్థానిక యువకులు రాజు, రాజకుమార్, యాదగిరి, ప్రసాద్, భూమయ్య, గంగాధర్, నరేందర్, సందీప్, ప్రదీప్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బాలబాలికలు గ్రామస్తులు పాల్గొన్నారు.


విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేత

సొసైటీ చైర్మన్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే


కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-సదాశివనగర్

సదాశివనగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కమలాకర్ రావు ఆరోగ్య పరిస్థితిని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ సోమవారం అడిగి తెలుసుకున్నారు. ప్రమాదవశాత్తు బైక్‌పై నుంచి పడి ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం ఇంటికి వచ్చారని తెలిసిన వారి ఇంటికి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొలిపెల్లి మహేందర్ రెడ్డి, మొహినోద్దీన్, మాజీ జడ్పీటీసీ కమిలి నర్సింలు, నారాయణరెడ్డి, సాయగౌడ్ తదితరులున్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం


కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

నవతెలంగాణ-బోధన్

మండలంలోని అమ్దాపూర్ గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్, లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ అయ్యప్ప సేవ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కంటి పరీక్షలు, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ కుమ్మరి పోశెట్టి, రీజినల్ సెక్రటరీ సూరాబత్తుని శ్రీనివాసరావు, సూరాబత్తుని అంతోనీ మేరీ, శైలజా, లయన్ హనుమంతరావు, నిమ్మల సాయి, పంచాయతీ కార్యదర్శి రంజిత్, జూనియర్ అసిస్టెంట్ సాయిలు, మాజీ ఉప సర్పంచ్ రాధాకృష్ణ, ఆరోగ్య రాజు, కంటి వైద్యులు డాక్టర్ నేరెళ్ళ సతీష్, కల్లేవార్ కృష్ణ, నవత సత్యనారాయణ గ్రామస్థులు పాల్గొన్నారు.

భర్తను హత్యచేసిన భార్యపై కేసు

నవతెలంగాణ-పిట్లం

భర్తను హత్య చేసిన భార్యపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై రాజు సోమవారం వెల్లడించారు. స్థానిక ఎస్సై కథనం ప్రకారం లింగంపేట్ మండలం పర్మల్లా తాండకు చెందిన భదావత్ లాల్ సింగ్ (44) ఆయన తన భార్య భదావత్ సుశీలను వేధిస్తున్నాడని అయనను వదిలించుకోవాలని ఉద్దేశంతో సుశీల తన పుట్టిల్లు అయిన సిద్దాపూర్‌కు ఈనెల 6న తీసుకెళ్లింది. ఆమె అన్న మరొక వ్యక్తి సహాయంతో సిద్దాపూర్ గ్రామ శివారులో భదావత్ లాల్ సింగ్ తలపై బండ రాయితో కొట్టి చంపేసి మృతదేహాన్ని బావిలో పడేశారు. మృతుడి అన్న కుమారుడు సంతోష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
4
మంగళవారం | సెప్టెంబర్ 10, 2024 | www.navatelangana.com

అనారోగ్యంతో అరబిందో పాఠశాల కరస్పాండెంట్ సంధ్యారాణి మృతి



నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని అరబిందో స్కూల్ కరస్పాండెంట్, భారత్ ల్యాబ్ లింగారెడ్డి సతీమణి తూకుంట్ల సంధ్యారాణి (52) మృతి చెందారు. అనారోగ్యానికి గురవడంతో ఆమెను ఆదివారం సాయంత్రం నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. హాస్పిటల్లో చికిత్స అందిస్తుండగా గుండెపోటు రావడంతో పరిస్థితి విషమించి ఆమె మరణించారు.

ఎలక్ట్రిక్ వెహికల్ బిజినెస్ శిక్షణ



నవతెలంగాణ-పోతంగల్

మండలంలోని సాయిబాబా మందిరం ఫంక్షన్‌హాల్‌లో స్థానిక నాయకులు పబ్బ శేఖర్, డా.మల్లెపూల గోపాల విఠలేశ్వర్ ఆధ్వర్యంలో జరిగిన ఏ.డి.ఎం.ఎస్. ఎలక్ట్రిక్ వెహికల్ కంపెనీ వారిచే బిజినెస్ ఆపర్చునిటీ, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో శిక్షకులుగా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్స్ వజ్జ మహేందర్, వజ్జ నవనీత బిజినెస్ అవకాశాన్ని, కంపెనీ అందిస్తున్న ఆదాయానికి సంబంధించిన విషయాలను వివరించారు.

జిల్లాస్థాయిలో 2కే రెడ్ రన్

- విజేతలకు బహుమతుల ప్రదానం



మాట్లాడుతున్న జిల్లా వైద్య అరోగ్యాధికారి డాక్టర్ దేవి నాగేశ్వరి

నవతెలంగాణ-కంఠేశ్వర్

యూత్ ఫెస్ట్ 2024లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా నిజామాబాద్‌లో జిల్లా స్థాయిలో ఏర్పాటుచేసిన 2కే రెడ్ రన్ కళాశాల బాలుర విభాగంలో గిరిరాజ్ గవర్నమెంట్ కాలేజీ తరపున మొదటి స్థానం, రెండవ స్థానం మూడవ స్థానం గెలుపొందారు. జ్ఞానేశ్వర్, అజయ్, వినోద్ బహుమతులు కైవసం చేసుకున్నారు. బాలికల విభాగంలో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళ డిగ్రీ కాలేజ్‌లో చదువుతున్న విద్యార్థి రోజా, అఖిల, వైష్ణవి గెలుపొందారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ జిల్లా వైద్య ఆరోగ్యాధికా డాక్టర్ దేవి నాగేశ్వరి మెడల్స్‌తో విద్యార్థిని, విద్యార్థులను సత్కరించారు. గెలుపొందిన వారికి 1000, 750, 500 నగదు తో పాటు మెమొంటో, సర్టిఫికెట్లు ప్రపంచ ఎయిడ్స్ డే రోజున అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... విద్యార్థులు అందరూ ఎయిడ్స్ పట్ల అవగాహనా పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి గిరిరాజ్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ రఫీక్, జిల్లా టిబి కో ఆర్డినేటర్ రవిగౌడ్, జి జి కాలేజీ ఫిజికల్ డైరెక్టర్ బాలమణి, మహేష్, స్రవంతి, లక్ష్మి, దేవేందర్, గౌతమి, సుధాకర్ పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత

- ఎంపీడీవో



మాట్లాడుతున్న ఎంపీడీవో

నవతెలంగాణ-భీంగల్ రూరల్

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యతని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్ అన్నారు. డ్రైడే కార్యక్రమంలో భాగంగా సోమవారం బాబాపూర్ గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. అంతర్గత రోడ్ల వెంబడి మొక్కల పెంపకాన్ని పరిశీలించి చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కను నాటాలని తెలిపారు. వర్షాలు భారీగా కురుస్తున్నందున నీరు కలుషితం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇళ్లలో నిలువ నీటిని తొలగించి యాంటీ లార్వా స్ప్రే చేసి పిచ్చి మొక్కల తొలగింపు మురికి కాలువలో పూడికతీత పనులను మెరుగుపరచాలని ఆదేశించారు.

బ్రాహ్మణపల్లి సింగిల్ విండో చైర్మన్‌గా కాట్పల్లి నర్సారెడ్డి ఏకగ్రీవ ఎన్నిక



ఎన్నికైన కాట్పల్లి నర్సారెడ్డి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని బ్రాహ్మణపల్లి సింగిల్ విండో అధ్యక్షులుగా తొర్లికొండ గ్రామనికి చెందిన కాట్‌పల్లి నర్సారెడ్డి ఏక గ్రీవంగా ఎన్నిక కావడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుతున్నారు. గతంలో చైర్మన్‌గా పనిచేసిన అవినాష్ రెడ్డి రాజీనామా చేయడంతో సోమవారం జిల్లా అసిస్టెంట్ రిజిస్టర్ ఆఫీసర్ జయంతి ఎన్నికల నిర్వహించగా కాటిపల్లి నర్సారెడ్డి ఒకటే నామినేషన్ రావడంతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ప్రకటించారు. ఈ సందర్భంగా కాటిపల్లి నర్సారెడ్డి మాట్లాడుతూ.. చైర్మన్ పదవికి సహకరించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డికి, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ముని పల్లి సాయిరెడ్డికి సింగిల్ విండో డైరెక్టర్లకు, తొర్లికొండ, బ్రాహ్మణపల్లి గ్రామ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ధన్య వాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సింగిల్ విండో అధ్యక్షులు కాట్ పల్లి నర్సారెడ్డి ని కలిసి పలువురు శాలువాతో పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అర్గుల్ సింగిల్ విండో అధ్యక్షులు గంగారెడ్డి, మాజీ సర్పంచులు కాట్‌పల్లి నర్సారెడ్డి, మునిపల్లి చిన్న సాయిరెడ్డి, గడ్డం సంజయ్, మండలం ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కనక రవి, మాదరి స్వామి, తొర్లి కొండ్డ సాయిరెడ్డి, వినోద్, గంగారెడ్డి, మల్లేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బలరాముని జయంతి

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని మోతే గ్రామంలో బలరాముని జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బలరాముని చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం రైతులు మాట్లాడుతూ ప్రత్యేక బలరాముని జయంతి రైతు దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు.

భారత్ కిసాన్ సంగ్ కమిటీ ఎన్నిక..

మండలంలోని మోతే గ్రామంలో భారతీయ కిషన్ సంగ్ నూతన కమిటీని సోమవారమే ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దాసరి గంగారెడ్డి, ఉపాధ్యక్షులుగా సురేందర్, ప్రధాన కార్యదర్శిగా రాజేశ్వరరావు, సభ్యులుగా వజీరు రాజేందర్, ఆవుల నర్సింలు, జగన్నాథం సాయిలు, కుమ్మరి రాములు, సాకలి సంజీవులు, సుప్పాల స్వామి, సయ్యద్ భాష, భూమయ్య సాయిలును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గణపతి మందిరంలో అన్నదాన సత్రం


నవతెలంగాణ-భీంగల్ రూరల్

నిజామాబాద్ జిల్లా భీంగల్ పట్టణంలోని ట్రైబ్స్ యూనియన్ ఆధ్వర్యంలో మినీ ట్యాంకు బండ్‌పైన గణపతి మందిరంలో సోమవారం అన్నదానం చేశారు. అధ్యక్షుడు చిన్న రాజన్న మాట్లాడుతూ.. భీంగల్ ట్రైబ్స్ యూనియన్ తరపున ఈ గణపతి మందిరంలో ప్రతి సంవత్సరం నవరాత్రి ఉత్సవాలలో అన్నదాన సత్రం నిర్వహిస్తామని తెలిపారు. గణనాథుని ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం ప్రకృతి, వైపరీత్యాలు కరువు కాటకాలు లేకుండా సుభిక్షంగా ఉండాలని గణనాథుని వేడుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో కర్నే చిన్న రాజన్న ,ఆకుల హరీష్, బిగివర్ రాము, బందెల చిన్న నరసయ్య, కొత్తల అంజయ్య, సిద్ధపల్లి శంకర్, కర్నే నవీన్, నీలం గంగాధర్, సోను, నరేష్, సుఖారాం, రామ్ బచ్చన్, సభ్యులు పాల్గొన్నారు.

ఒక్క క్షణం.. ఆలోచించండి

- ఆత్మహత్య సమస్యకు పరిష్కారం కాదు..
- నేడు ఆత్మహత్యల నివారణ దినం

నవతెలంగాణ-ఆర్మూర్



చిన్నచిన్న కారణాలు క్షణికావేశానికి దారి తీస్తాయి. ఆ సందర్భాలలో ఆలోచనలు ఉసురుతీసుకునేలా ప్రేరేపిస్తాయి. మనకు జీవితంలో ఎదురవుతున్న ఏ సమస్య అయినా పరిష్కారానికి వీలు లేనిది కాదు. కొన్నిటికి అప్పటికప్పుడే జవాబు దొరికితే మరికొన్నింటికి సమయం పట్టొచ్చు. ప్రయత్నిస్తే సాధ్యం కానిది లేదనేది జగమెరిగిన సత్యం. అలాంటిది అమ్మానాన్నలు తిట్టారని, భర్త మందలించాడని, కుటుంబ కలహాలతో విసిగిపోయామని, దీర్ఘకాలిక వ్యాధి నయం కావడం లేదనో ఇలా సమస్య ఏదైనా అన్నింటికీ చావే పరిష్కారం అనుకోవడం మూర్ఖత్వం. మనం జీవితంలో ఎన్నో సాధించాలని కలలు కంటాం. చిన్న సమస్య ఎదురైనప్పుడు క్షణికావేశంలో జీవితాన్ని అర్ధాంతరంగా ముగిస్తున్నాం. ఒక క్షణం ఆలోచించి సరైన నిర్ణయం తీసుకుంటే జీవితాన్ని బంగారమయం చేసుకోవచ్చు. జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యకు ఎక్కడో ఓచోట పరిష్కారం లభిస్తుంది. దాన్ని వెతుక్కుంటూ పోవాలి తప్ప వాటి నుంచి తప్పించుకోవడానికి తనువు చాలించటం సరికాదంటున్నారు మానసిక వైద్య నిపుణులు.

సెప్టెంబర్ 10 ఎందుకంటే....

అన్ని జన్మల్లోకి మహోన్నతమైన మానవ జన్మను అర్ధాంతరంగా ముగించే హక్కు ఎవరిచ్చారు? ఆత్మహత్యల నివారణ కోసం ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 10న అంతర్జాతీయ ఆత్మహత్య నివారణ అస్సియేషన్ (ఐఏఎస్పి)ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ)సంయుక్తంగా ప్రపంచ ఆత్మహత్య నివారణ రోజుగా నిర్ణయించింది.

ఉమ్మడి కుటుంబాలు కనుమరుగైపోయి....

ప్రపంచవ్యాప్తంగా మానవాళి నిజజీవితం తర్వాయి మారిపోయింది. బంధాలు, అనుబంధాలు, మమత మమకారాలు మరిచిపోయి రోజువారి కృత్యాల్లో నిమగ్నమై బిజీబిజీ జీవితంతో డిప్రెషన్‌కు లోన అవుతున్నారు. ఉమ్మడి కుటుంబాలు కనుమరుగై పోయినవి. ప్రస్తుత తరుణంలో కుటుంబాలలో కూడా ఎక్కడ చూసినా ఎవరి బిజీ జీవితం వారిదే. కానీ పూర్వం కుటుంబాలు ఉన్నదాంట్లోనే ఎంత ఆనందంగా ఉల్లాసంగా కలిసిమెలిసి జీవించేవారు. ఒకరికి బాధ వస్తే ఒకానొకరు మేమున్నామంటూ భరోసా ధైర్యాన్ని ఇచ్చేవారు. కాబట్టి అప్పట్లో ఈ ఆత్మహత్యలు తక్కువగా ఉండేవి. కానీ వీటన్నింటిని మరిచి డబ్బు తన కుటుంబం తాను అంటూ ప్రతి ఒక్కరూ పరుగు పెడుతున్నారు. ఈ పరుగులో తన వారిని ఇరుగుపొరుగు వారిని, పరాయిని అందరినీ మరిచి ఆనందం.. ఉల్లాసం.. ఉత్సాహం అనేది లేకుండా పోవడంతో ఎక్కువగా సంపాదన ఆలోచనలు, అందరి కన్నా తనకు ఎక్కువగా ఉండాలని, అది లేదని, ఇది లేదని పోల్చుకుంటూ కృంగిపోవడం కృషించి ఒంటరిగా తనలో తాను ఎక్కువగా ఆలోచిస్తూ తనను బాధిస్తున్న విషయాన్ని కుటుంబ సభ్యులు, మిత్రులు, పక్క వారికి చెప్పకుండా మనసులోనే ఆలోచించడం మూలానే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

ఆత్మహత్య పరిష్కారం కాదు..

సమస్య ఏదైనా ఆత్మహత్య పరిష్కారం కాదని మానసిక వైద్య నిపుణులు అంటున్నారు. దానికి పరిష్కార మార్గం ఏదో ఉండే ఉంటుందన్న విషయాన్ని మరిచి ఇక నేను సాధించలేను.. ఇక నాకు రాదు.. ఇక నాకు లేదు.. రకరకాలుగా తనలో తాను ఆలోచిస్తూ తాను సాధించినప్పుడు తాను గెలవనప్పుడు తనకు ఇది రానప్పుడు తనకు ఇది లేనప్పుడు తానుఎందుకు అనే భావనతో వయస్సుతో పని లేకుండా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కానీ ప్రతిదానికి పరిష్కారం ఉంటుంది. ఆత్మహత్య చేసుకోవాలని ఆలోచన వచ్చినవారు వెంటనే తమ ఆలోచనను ఇతరులతో పంచుకోండి. లేదా దగ్గరలో ఉన్న మానసిక వైద్య నిపుణులను సంప్రదించి వారిచ్చే సలహాలు వైద్యం పొందితే ఆత్మహత్య చేసుకోవాలనే కోరికలు తగ్గి తప్పకుండా వారు ఆరోగ్యవంతమైన ఆనందమయమైన జీవితాన్ని గడపగలరు.

మెదడులో జీవ రసాయనాలు తగ్గడమే ఆత్మహత్య ఆలోచన....

వాస్తవానికి మెదడులో సొరటోనిన్, డొపామైన్, నారు అడ్రలిన్ అనే మూడు రకాల జీవ రసాయనాలు ఉంటాయి. ఈ బిజీ జీవితంలో అనేక సమస్యలను కొని తెచ్చుకుంటున్న వారు తీవ్రమైన మానసిక ఒత్తిడికి లోనైనప్పుడు ఈ జీవ రసాయనాల విడుదల తగ్గి మెదడులో కొన్ని మార్పులు చోటు చేసుకుంటాయి. కొందరిలో జన్యుపరమైన కారణాలతో తల్లిదండ్రుల నుంచి తమ పిల్లలకు డిప్రెషన్ వస్తుంది. దీని కారణంగా కూడా ఈ జీవ రసాయనాలు తగ్గుతాయి. మరికొందరు మత్తు పదార్థాలకు అలవాటు పడడం కారణంగా ఇంకొందరిలో దీర్ఘకాలిక వ్యాధులతో వివిధ సమస్యలతో బాధపడుతూ డిప్రెషన్‌కు లోనైవారిలో కూడా ఇదేవిధంగా ఈ జీవ రసాయనాలు తగ్గి ఆత్మహత్య చేసుకోవాలన్న ఆలోచనలకు దారి తీస్తుంది.

ముందుగానే గుర్తించవచ్చు...

తన జీవితంలో అర్థం లేదని మాట్లాడడం.. తాను ఇతరులకు భారం అని మాట్లాడడం.. నిరాశగా మాట్లాడడం.. తరచు చనిపోవాలనిపించడం ఆత్మహత్య చేసుకోవాలన్న ఆలోచనలు రావడం.. ఆత్మహత్య చేసుకోవడం ఎలా అని తెలుసుకోవడం.. ఇంటర్నెట్లో లేదా ఇతరులను అడగడం, తుపాకీ కొనడం, పురుగుల మందులు నిద్ర మాత్రలు సేకరించటం, ఎప్పుడు చూసినా ఆందోళనగా ఉండడం ఏ పని పైన ఆసక్తి లేకుండా ఉండడం, తీవ్రమైన మానసిక పొట్టిడితో ఉండడం వంటి లక్షణాలను కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వారు లేదా మిత్రులు గమనిస్తే లక్షణాలు ఉన్నవారు ఆత్మహత్య ఆలోచనలు ఉన్నట్లు ముందుగానే గుర్తించవచ్చు. భరించరాని నొప్పి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారిని కూడా వారి బాధను వారు బాధ భరించలేక మాట్లాడుతున్న మాటలను వారు జీవితంపై విరక్తిగా మాట్లాడడం గమనించినట్లయితే వారి ఆత్మహత్య ఆలోచనను అట్టే పసిగట్టవచ్చు.

నివారణ మార్గాలు..

జీవితంలో మనం ఎదుర్కొంటున్న సమస్యలన్నింటికీ ఒక పేపర్ మీద రాసి ఆ సమస్యకు మనం ఆలోచించగలిగే పరిష్కారాలను కూడా రాయాలి. రాసిన పేపర్లో గల సమస్యలు పరిష్కారాలతో సహాయం కోసం నమ్మకమైన మిత్రులను, కుటుంబ సభ్యులను కలిసి చర్చించండి. అందులో ఒకటి రెండు సమస్యలకు పరిష్కారం దొరికిన ఆత్మహత్య చేసుకోవాలన్న ఆలోచనను నివారించవచ్చు. తాను జీవించి ఉండడానికి కావలసిన కారణాలను భార్య, పిల్లలు తల్లిదండ్రులు వారి భవిష్యత్తును గురించి ఆలోచిస్తే, మన ప్రియమైన వారితో సంబంధాలు లక్ష్యాలు కలలను తలచుకుంటే ఇలాంటి ఆత్మహత్య ఆలోచనలకు నివారణ సాధ్యమవుతుంది నమ్మకమైన స్నేహితులతో నిపుణులతో మాట్లాడితే సమస్యలు పరిష్కారం అవుతాయి గతంలో సహాయపడిన విషయాలను గుర్తు తెచ్చుకోవాలి జీవనశైలి మార్చుకోవడం ద్వారా ప్రణాళిక వేసుకొని పద్ధతులను పాటించడంతో వ్యక్తిగత లక్ష్యాల గురించి ఆలోచించడంతో ఆత్మహత్య ఆలోచనలను నివారించడం అత్యంత సులువవుతుంది..

ఆనందం లేని మానసిక ఒత్తిడికి గురవుతున్నారు

వై శ్రావణ్ రెడ్డి, ఎస్‌విఆర్ స్కానింగ్ సెంటర్, ఆర్మూర్



ఆత్మహత్యలకు కారణం అధికంగా ఆలోచించటం అధికంగా ఆశించడంతోపాటు జీవనశైలిలో మార్పులు నిజజీవితంలో బిజీగా ఉంటూ సంతోషం ఆనందం లేక మానసిక ఒత్తిడికి లోనవ్వడమే. అలాంటి సమయంలో జీవ రసాయనాలు విడుదల కావడానికి విటమిన్లు గల ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, కోడిగుడ్లు అధికంగా తీసుకోవాలి. నిత్యం వ్యాయామం చేయాలి. దగ్గరలో ఉన్న మానసిక వైద్యులకు తమ సమస్యలను చెప్పి వారితో మాట్లాడి తమ సమస్యకు పరిష్కారాన్ని వెతుక్కోవడం మంచిది. దాంతో అప్పటివరకు ఒంటరిగా ఆలోచనలు దూరమై తమ జీవితం విలువను తాను జీవించి ఉండడానికి గల కారణాలను తెలుసుకొని చేసుకోవాలనుకునే ఆలోచన నుంచి విముక్తులు అవుతారు.

సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని ఉపసంహరించుకోవాలి

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

సెంట్రలైజ్డ్ కిచెన్ ఆలోచనలు ఉపసంహరించుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పాత కలెక్టర్ కార్యాలయం ధర్నా చౌక్ లో మధ్యాహ్న భోజన కార్మికులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు ఎన్నికల సందర్భంగా పదివేల రూపాయల వేతనం చెల్లిస్తామని హామీ ఇచ్చి ఈరోజు సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని తీసుకొస్తామని మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నడిపిస్తామని చెప్పడం దుర్మార్గమన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు వంట బిల్లులు సకాలంలో రాకపోయినా, సరైన వేతనాలు చెల్లించకపోయినా ఏనాటికైనా ప్రభుత్వం కరుణించి తమను కార్మికులుగా గుర్తిస్తారని పనిచేస్తున్నారన్నారు. ఇతర రంగాల కార్మికుల వలె మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనాలు, ఇన్సూరెన్స్, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పిస్తారని, ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఏమి కల్పించకపోగా మొత్తం కార్మికుల్ని ఇంటికి పంపే కుట్రలో భాగంగా స్వచ్ఛంద సంస్థకు సెంట్రల్ కిచెన్ పేరుతో మధ్యాహ్న భోజన పథకాన్ని అప్పజెప్పే ఆలోచనలు చేస్తున్నారని అన్నారు. ఆలోచనను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో ఏఐటీయూసీగా ఎంతటి పోరాటాలకైనా సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. మధ్యాహ్న భోజన కార్మికులకు జిల్లాలో పెండింగ్లో ఉన్న మూడు కోట్ల రూపాయల బకాయి బిల్లులు చెల్లించాలని, కార్మికుల పట్ల హెడ్మాస్టర్ల ఉపాధ్యాయుల వేధింపులు మానుకోవాలని కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ జిల్లాస్థాయిలో సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, బిల్లుల విషయమై రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతామని తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి పి సుధాకర్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి .నర్సింగరావు, యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాయమ్మ, టీ. చక్రపాణి, శ్యామ్ రావు, లక్ష్మి, నరేష్, గంగమణి, సునీత, లావణ్య, బాబాయి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

గణపతి మందిరంలో అన్నదానం

నవతెలంగాణ-భీంగల్ రూరల్

నిజామాబాద్ జిల్లా భీంగల్ పట్టణంలోని ట్రైబ్స్ యూనియన్ ఆధ్వర్యంలో మినీ ట్యాంకు బండ్‌పైన గణపతి మందిరంలో సోమవారం అన్నదానం చేశారు. అధ్యక్షుడు చిన్న రాజన్న మాట్లాడుతూ.. భీంగల్ ట్రైబ్స్ యూనియన్ తరపున ఈ గణపతి మందిరంలో ప్రతి సంవత్సరం నవరాత్రి ఉత్సవాలలో అన్నదాన సత్రం నిర్వహిస్తామని తెలిపారు. గణనాథుని ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం ప్రకృతి, వైపరీత్యాలు కరువు కాటకాలు లేకుండా సుభిక్షంగా ఉండాలని గణనాథుని వేడుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో కర్నే చిన్న రాజన్న ,ఆకుల హరీష్, బిగివర్ రాము, బందెల చిన్న నరసయ్య, కొత్తల అంజయ్య, సిద్ధపల్లి శంకర్, కర్నే నవీన్, నీలం గంగాధర్, సోను, నరేష్, సుఖారాం, రామ్ బచ్చన్, రాజ్ కుమార్ , రాజ్ కుమార్, కర్నే పెద్ద రాజన్న సభ్యులు పాల్గొన్నారు.

మెగా పవర్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ - బాల్కొండ



అన్నదానం నిర్వహిస్తున్న మెగా పవర్ యూత్

మండల పరిధిలోని కిసాన్ నగర్ గ్రామంలో సోమవారం మెగాపవర్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరంలాగే గణపతి ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు యువజన సంఘం సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉత్సవాలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించుకోవాలి

- గణపతి నిమజ్జనం రాత్రి 12గంటలలోపు ముగించాలి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



వినతిపత్రం అందజేస్తున్న హిందూ ధర్మ పరిరక్షణ సమితి

మండల కేంద్రంలో వినాయక ఉత్సవాలను హిందూ సాంప్రదాయ బద్ధంగా నిర్వహించుకోవాలని కోరుతూ హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సోమవారం అన్ని గణపతి మండపాల దగ్గరికి వెళ్లి నిర్వాహకులకు వినతి పత్రం అందజేశారు. హిందూ సాంప్రదాయ పద్ధతులు, పూజ విధానం తెలియజేశారు. గ్రామంలోని ప్రతి గణపతి నిమజ్జనం రాత్రి 12 గంటల లోపు ముగిసేలా ఏర్పాట్లు చేసుకునేందుకు ప్రతి ఒక్క గణపతి కమిటీ దీనిపైన దృష్టి సారించాలని కోరారు. ఈ సందర్భంగా హిందూ ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు మాట్లాడుతూ.. వినాయక ఉత్సవాలు 1893లో బాలగంగాధర్ తిలక్ ప్రజలలో ఐక్యమత్యం కోసం, సంఘటితం చేయడానికి ప్రారంభించారని తెలిపారు. ఈ ఉత్సవాలు కొందరు యువత కేవలం వారి ఆడంబరాల కోసం, మిగతా వారికన్నా ఎక్కువ అనే భావనతో వికృత చేష్టలు, ఇతరులకు హాని కలిగించే స్థాయిలో డీజే శబ్దాలతో ఈ ఉత్సవాలు చేయడం వారి అవగాహన రాహిత్యానికి నిదర్శనంగా నిలుస్తున్నాయన్నారు. గ్రామంలో అధికారులు, ప్రజలు, యువకులు అందరు కలిసి సంప్రదాయ, కొంచెం వినోదమైన పద్ధతిలో ఉత్సవాలు చేస్తే బాగుంటదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు ఉట్నూర్ రాజశేఖర్, దొంతుల రమణయ్య, రేంజర్ల గంగాధర్, భోగ రామస్వామి, ఆమేడ నరేందర్, ఆమెటి శంకర్, దాత్రిక రాజకుమార్, ,పసుపుల చంద్రమోహన్, నాంపల్లి నర్సయ్య, అడిచర్ల రవీందర్, వెలిశాల వేణు, ఇడ్డీ రఘు, తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

- గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పూర్ణచందర్



మాట్లాడుతున్న గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్

నవతెలంగాణ-ఆర్మూర్

చదువుతోపాటు క్రీడలలో రాణించాలని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల ప్రిన్సిపల్ పూర్ణచందర్ అన్నారు. సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల క్రీడా మైదానంలో సోమవారం జరిగిన జిల్లా బాలుర సాఫ్ట్ బాల్ ఎంపికను పాఠశాల ప్రిన్సిపల్ పూర్ణచందర్ ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు చదువు తోపాటు క్రీడల్లో రాణించాలని, శారీరకంగా, మానసికంగా అభివృద్ధి సాధించాలంటే ప్రతి రోజు ఆటలు ఆడాలని తెలిపారు. జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వి.ప్రభాకర్ రెడ్డి, మర్యంటి గంగా మోహన్ మాట్లాడుతూ.. ఎంపికలో జిల్లా ప్రాబబుల్స్ జట్టుకు ఎంపికైన 25 మంది క్రీడాకారులకు మూడు రోజులపాటు శిక్షణ శిబిరం నిర్వహించి తుది జట్టును ఎంపిక చేసి ఈనెల 13 నుండి 15 వరకు సిరిసిల్ల జిల్లాలో జరగనున్న రాష్ట్ర జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు పంపుతామన్నారు. కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపల్ సాయన్న, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ యోగేశ్వర్ దయాల్, సీనియర్ ఉపాధ్యాయులు గంగాధర్, సాఫ్ట్ బాల్ కోచ్ ఈ.నరేష్, సంతోష్, ఫిజికల్ డైరెక్టర్ జ్ఞానేశ్వర్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ రాజేందర్ సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తి అజరామారం

- సిపిఐ మండల కార్యదర్శి విట్టల్‌గౌడ్

నవతెలంగాణ-కోటగిరి



మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తి అజరామారమని సిపిఐ మండల కార్యదర్శి విట్టల్‌గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సిపిఐ మండల కార్యదర్శి అంబాటి విట్టల్‌గౌడ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 11న కోటగిరిలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవ సభను నిర్వహించనున్నట్టు తెలిపారు. భూమికోసం, భుక్తికోసం, మాతృభూమి విముక్తి కోసం జరిగిన పోరాటంలో అనేకమంది.. సిపిఐ కార్యకర్తలు ప్రాణ త్యాగం చేశారని వారి పోరాట ఫలితమే ఆనాడు తెలంగాణ రాష్ట్రంలో 10 లక్షల ఎకరాల భూ పంపిణీ జరిగిందని, అనేక గ్రామాల్లో వెట్టి చాకిరి విముక్తి జరిగిందని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరులను స్మరిస్తూ 11న కోటగిరి మండల కేంద్రంలో జరిగే వారోత్సవ సభను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో మండల నాయకులు నల్ల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్-కామారెడ్డి

5

మంగళవారం | సెప్టెంబర్ 10, 2024 | www.navatelangana.com

ప్రాంగణ నియామకాల్లో ఉద్యోగాలు సాధించిన ఉషోదయ విద్యార్థులు

నవతెలంగాణ-బోధన్

పట్టణంలోని ఉషోదయ కళాశాలకు చెందిన విద్యార్థులు ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో దేశ్ పాండే ఫౌండేషన్ వారు నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో ఉషోదయ కళాశాలకు చెందిన ఇంటర్ విద్యార్థులు జే హర్షిత, రాఘవేంద్ర, సాత్విక పలు కంపెనీలలో ఉద్యోగాలు సాధించారు. ఈ సందర్భంగా సోమవారం కళాశాలలో డైరెక్టర్ దుష్యంత్, ప్రిన్సిపాల్ గంగాధర్ విద్యార్థులకు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. తమ కళాశాల విద్యార్థులు ఇప్పటివరకు పలు కంపెనీలు నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో ఎందరో ఉద్యోగాలు సాధించి స్థిరపడ్డారని తెలిపారు. విద్యార్థులకు ఉషోదయ కళాశాల బంగారు భవిష్యత్తును అందిస్తుందని దానిని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని డైరెక్టర్ దుష్యంత్ అన్నారు.

బాల్ బ్యాడ్మింటన్‌లో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



మండలంలోని ఉప్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సాదుల దివ్య రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. రాజన్న, ఫిజికల్ డైరెక్టర్ గోపాల్ తెలిపారు. సోమవారం ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని విజయ్ ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయిబాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన దివ్య రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 15, 16, 17 తేదీల్లో హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలో దివ్య పాల్గొనున్నట్లు వారు పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థిని రాష్ట్రస్థాయికి ఎంపికవ్వడం పట్ల ప్రధానోపాధ్యాయులు కే.రాజన్న, ఫిజికల్ డైరెక్టర్ గోపాల్ హర్షం వ్యక్తం చేస్తూ దివ్యను అభినందించారు.

తెలంగాణ భాషకు పట్టం కట్టిన కాళోజి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/కంఠేశ్వర్/ఏర్గట్ల/ధర్పల్లి

జిల్లాకేంద్రంలోని ప్రాంతీయ గ్రంథాలయంలోని కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా పట్టెం మధు సహాయ గ్రంథపాలకులు కాళోజి నారాయణ రావు చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన తెలంగాణ భాషను, యాసలోని మాధుర్యాన్ని తన రచనలతో ఎలుగెత్తిచాటిన ప్రజాకవి కాళోజి.నారాయణరావు అని వారిని ఉద్దేశించి మాట్లాడారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది పాఠకులు పాల్గొన్నారు.



నిజామాబాద్‌సిటీ : నివాళ్లుఅర్పిస్తున్న పాఠకులు

కంఠేశ్వర్: కాళోజీ నారాయణరావు తెలంగాణ భాషకు పట్టం కట్టడం ద్వారా తెలంగాణ సంస్కృతిని పరిరక్షించాడని సారంగపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లలిత అన్నారు. ఈ మేరకు సోమవారం పాఠశాలలో జరిగిన కాళోజీ జయంతి సందర్భంగా నిర్వహించిన తెలంగాణ భాష దినోత్సవం కాళోజీ కవిత్వ మధురిమలు కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రజల నాలుకపై సొగసైన పదాలతో, ప్రజల నిత్యజీవితంలో ప్రతిబింబించే పలుకుబడులతో కాళోజీ రచనలు సాగాయని అన్నారు. ఆయన రచించిన నా గొడవ అందుకు ఎదురులేని నిదర్శనం అని ఆమె అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు సంధ్య, రూప, శ్రావణి, లక్ష్మి, అదిబా కాళోజీ కవితలను చదివి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు గణపురం దేవేందర్, ఎస్. గంగాధర్, డాక్టర్ సల్లా సత్యనారాయణ కాళోజీ జీవిత విశేషాలను, తెలంగాణ ఉద్యమ జ్ఞాపకాలను, వివరించారు. అనంతరం కాళోజీ కవితలను పఠించిన విద్యార్థులకు బహుమతులు అందించారు.

ఏర్గట్ల: కాళోజి నారాయణ రావు జయంతిని పురస్కరించుకొని మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగుభాష దినోత్సవాన్ని ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాహిత్య పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు కష్టాచారి,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఏర్గట్ల : బహుమతులు అందుకున్న విద్యార్థులు

ధర్పల్లి : మండలకేంద్రములోని మోడల్ పాఠశాలలో తెలుగు భాష దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు తెలంగాణ భాష, తెలుగు భాష యొక్క ఉన్నతి తెలిసేలాగా నాటక ప్రదర్శన ఉపన్యాసాలు, ఇచ్చి పాటలను పాడారు. ఈ సందర్భంగా కాళోజి గారి గొప్పతనాన్ని భాష ప్రాధాన్యతను పాఠశాల ప్రిన్సిపాల్ వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైద్యున్ని నియమించారు.. గంట విధులు నిర్వహించారు..

- నవతెలంగాణ కథనానికి స్పందన



చికిత్స చేస్తున్న వైద్యులు

నవతెలంగాణ-మాక్లూర్

మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల కొరత.. అందని వైద్యం అనే శీర్షికతో వచ్చిన కథనానికి స్పందించిన డీఎం అండ్ ఎచ్ఓ స్పందించి ఇద్దరు వైద్యులను నియమించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. దానిలో భాగంగా నేడు డా. నవీన్ కుమార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి గంట పాటు రోగులకు వైద్యం నిర్వహించి వెళ్ళారు. మళ్ళీ రాలేదు. ఇది రోజు ఇలాగే కొనసాగుతుందా.. పూర్తి వైద్యం అందిస్తరా.. అనేది స్థానికుల్లో చర్చ కొనసాగుతోంది. మరి వైద్యుడు సైబుదిన్ నియమించారు. వారంలో చారి మూడు రోజులు విధులు నిర్వహించనున్నట్లు తెలిసింది.

రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రమైన రెంజల్ శివాలయం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన కాలనీలో రోడ్లు గుంతల మయమై నడవడానికి నానా అవస్థలు పడాల్సి వస్తుందని కాలనీవాసులు పేర్కొన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు గుంతల్లో నీరు నిండుకోవడంతో అనారోగ్యం పాలు అయ్యే అవకాశం ఉందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలానికి సంబంధించిన మల్లెపూల దేవిదాస్ తన ఆవేదనను వ్యక్తం చేస్తూ స్థానిక ప్రజాప్రతినిధులు కానీ, బోధన్ ఎమ్మెల్యే గాని రోడ్ల పరిస్థితి పై వెంటనే స్పందించి తమకు రోడ్ల పరమతులు జరిపించాలని కోరారు.

బోధన్ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన పీసీసీ అధ్యక్షులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా నియమింపబడిన మహేష్ కుమార్ గౌడ్ సోమవారం హైదరాబాద్‌లో మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు ఏ బి శ్రీనివాస్, మెండోరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైలులో బెల్‌పూరి అమ్మే వ్యక్తి మృతి

- వివరాలు తెలిసినవారు పోలీస్ స్టేషన్లో సంప్రదించాలి
- పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-కామారెడ్డి

రైలులో బెల్ పూరి అమ్మే వ్యక్తి మృతి చెందాడని, ఇతని వివరాలు తెలిసినవారు కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి సోమవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ఫోటోలో ఉన్న వ్యక్తి సోమవారం తెల్లవారుజామున కామారెడ్డి పట్టణంలో కొత్త బస్టాండ్ దగ్గర ఒక షాప్ ముందర పడుకొని అక్కడనే మృతి చెంది ఉన్నాడని, ఇతని వయసు సుమారు 45-50 సంవత్సరాలు ఉండవచ్చునని పేర్కొన్నారు. ఇతడు రైలులో బెల్ పూరీ అమ్ముతాడని అతని చూసినవారు పేర్కొన్నారు. ఇతని వివరాలు తెలిసిన ఎవరైనా కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు. ఈ వ్యక్తి మృతదేహాన్ని కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రపరించారు. తెలిసిన వారు 8712686145, 8712666242 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

బ్రహ్మంగారి ఆలయ ఆవరణలో నిర్మాణాలు చేపట్టొద్దు

నవతెలంగాణ-మాక్లూర్

మండల కేంద్రంలోని బ్రహ్మంగారి ఆలయం వద్ద ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు గ్రామ కార్యదర్శికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ.. ఈ స్థలంలో ప్రతి వారం సంత, శివరాత్రి సందర్భంగా జాతర నిర్వహిస్తారని, బతుకమ్మ పండగల సమయంలో స్థలం లేకపోతే మహిళలకు చాలా ఇబ్బందులు ఏర్పడతాయని, కాబట్టి ఆ స్థలం ఆవరణం ఎలాంటి నిర్మాణాలకు అనుమతి ఇవ్వకూడదని స్థానికులు తెలిపారు. అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చరలు తీసుకోవాలని కోరారు.

పాఠశాలకు ప్రింటర్ వితరణ



ప్రింటర్ అందజేస్తున్న ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ-ధర్పల్లి

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు మైలారం గ్రామానికి చెందిన గడ్డం నిశాంత్ రెడ్డి 20 వేల రూపాయల విలువ చేసే ప్రింటర్ ను సోమవారం అందజేసినట్లు ప్రధానోపాధ్యాయురాలు గణజ్యోతి తెలిపారు. మండలంలోని మైలారం గ్రామానికి చెందిన వ్యక్తి ఆస్ట్రేలియాలో ఉంటున్న నిశాంత్ రెడ్డి పీఆర్టీయూ అధ్యక్షులు వెంకట్ రాజారెడ్డి ప్రోద్భలంతో విరాళం అందజేసినట్లు, విద్యార్థులకు, పాఠశాలకు ఎంతగానో ఉపయోగపడే ప్రింటర్‌ను అందజేసినందుకు నిశాంత్ రెడ్డికి, వెంకట్ రాజారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పీఆర్టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకట్ రాజారెడ్డి, సతీశ్ కుమార్, నాయకులు సత్యనారాయణ, ప్రసన్నకుమార్, అంకం నరేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-బోధన్

సాలూర మండల కేంద్రంలోని సాయినగర్ కాలనీలో పోతుగంటి వీరయ్య నివాసం గ్యాస్ సిలిండర్ పేలడంతో వారి నివాసం దగ్ధమై సర్వం కోల్పోయారు. వారికి సహాయం చేసే ప్రయత్నంలో చాకలి సురేష్ అనే యువకుని కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. ఆపత్కాలంలో నిరుపేద బాధితులను ఆదుకోవాలనే ఉద్దేశంతో సాలూర కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధితులను సోమవారం పరామర్శించారు. అనంతరం సొసైటీ అధ్యక్షులు అల్లే జనార్దన్ మాట్లాడుతూ.. వారికి కాంగ్రెస్ పార్టీ తరపున కాంగ్రెస్ కార్యకర్తలు, సహకార సంఘం ద్వారా రూ.25వేలు ఇరు కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంగేపు భూమయ్య, వైస్ చైర్మన్ సందీప్‌రెడ్డి, డైరెక్టర్లు గంటె హెూట్లప్ప, కర్నాటి రామకృష్ణ, బచ్చు సాయిలు, సురేష్ పటేల్, లోకపు లక్ష్మణ్, మైదాపు నాగరాజు, స్వామి గౌడ్, సోక్కం రవి, బుద్దె లక్ష్మణ్, రావుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

నవతెలంగాణ-భిక్కనూర్

విద్యార్థుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మండల విద్యా వనరుల అధికారి ఎల్లయ్య తెలిపారు. సోమవారం పట్టణ కేంద్రంలో ఉన్న మండల విద్యా వనరుల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలోని పాఠశాల, కళాశాల స్థితిగతులు, విద్యార్థుల వివరాలు ఈనెల 15వ తేదీన లోపు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంఎస్ రాజగంగారెడ్డి, యాదగిరి, రాజేంద్ర ప్రసాద్, ప్రసూనా దేవి, దుర్గారెడ్డి, రాంచంద్రం, మండల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ ఆఫీస్ స్టాఫ్ సంపత్, పాపయ్య, సత్యం, మహేందర్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యస్వామి ఆలయానికి వెండి నెమలి విగ్రహం అందజేత

- ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ చేతులమీదుగా..



వెండి నెమలి విగ్రహం అందజేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని బోర్గాం(పి) గ్రామంలోగల సుబ్రహ్మణ్యస్వామి దేవాలయానికి దాతలు ఈగ రమేష్ రెడ్డి, చింతకాయల రాజేందర్, వెండి నెమలి విగ్రహం చేయించి అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ చేతుల సుబ్రహ్మణ్యస్వామి ఆలయ కమిటీ సభ్యులకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ ఎల్లప్పుడూ చేయూతనిందస్తున్న దాతలకు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు కులచారి దినేష్, ఈగ శ్రీనివాస్ రెడ్డి, నారాయణ పాల్గొన్నారు.

బోధన్ ప్రభుత్వ ఐటిఐలో స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తులు చేసుకోవాలి

నవతెలంగాణ-రెంజల్

బోధన్ ప్రభుత్వ ఐటిఐలో వివిధ కోర్సులకు ఖాళీలున్నాయని, ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని మండల పర్యవేక్షకులు హెచ్.శ్రీనివాస్ కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం గదిలో గ్రామ కార్యదర్శులకు ఆయా గ్రామాలలో చాటింపు వేయించాలని సూచించారు. ఎలక్ట్రిషన్‌లో 2, డాగ్స్ మెకానిక్ 24, డీజల్ మెకానిక్ 11, మోటార్ మెకానిక్ వెహికల్స్ 35, కంప్యూటర్ ఆపరేటర్స్ 36 ఖాళీలున్నాయని పేర్కొన్నారు. ఆయా గ్రామాలలో ఆసక్తిగల విద్యార్థులు తమ ఎస్ఎస్‌సీ మెమో, టిసి, క్యాస్ట్, ఆదాయ ధ్రువీకరణ పత్రంతో పాటు, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు, బోనాఫైడ్, సర్టిఫికెట్లు జిరాక్స్ సెట్ తీసుకొని ప్రభుత్వ ఐటిఐ దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రతి గ్రామంలో యువత ఆసక్తి ఉంటే వారిని బోధన్ ఐటిఐకి పంపించాలని కోరారు.

విద్యార్థులకు వాటర్ బాటిళ్లు పంపిణీ

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని బాయంపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వాటర్ బాటిళ్లను బిఎల్పి సురేందర్ చేతుల మీదుగా సోమవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. బాయంపల్లి యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 30 మందికి దాదాపు 7వేలు రూపాయల విలువైన స్టీల్ బాటిల్లు, స్టీల్ ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిఎల్పిఓ సురేందర్ మాట్లాడుతూ.. యువత సామాజిక సేవ కార్యక్రమాలు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. గ్రామ యువత మాట్లాడుతూ గ్రామంలో కూడా ఈ విధంగానే ప్లాస్టిక్ నిర్మూలనకు పాటుపడతామని ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

నవతెలంగాణ-బాల్కొండ

శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ సందర్శనకు వచ్చి ఆదివారం ప్రమాదవశాత్తు గోదావరి నదిలో గల్లంతైన ఫెరోజ్ మృతదేహం సోమవారం లభ్యమైంది. శవాన్ని పంచనామా నిర్వహించి పోస్టుమార్టంకు తరలించినట్టు మెండోర ఎస్ఐ జి.నారాయణ తెలిపారు.

గణేష్ నిమజ్జన శోభాయాత్రను ప్రశాంతంగా నిర్వహించాలి

- ఎస్సై జి.మహేష్

నవతెలంగాణ-భీంగల్ రూరల్

ఎలాంటి ఘటనలు జరిగిన ఉత్సవ కమిటీ వారే బాధ్యత వహించాలని గణేష్ నిమజ్జన శోభాయాత్రను శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని భీంగల్ ఎస్సై మహేష్ సూచించారు. ఈ సందర్భంగా వినాయక మండపాల ఉత్సవ కమిటీ నిర్వాహకులకు పలు సూచనలు పాటించాలని ఆదేశాలు జారీ చేశారు. విగ్రహాలను తీసుకెళ్లే వాహనాలపై మ్యూజికల్ సిస్టమ్స్‌తోపాటు డీజేలు పెట్టడానికి ఎటువంటి అనుమతులు లేవు. ఒకవేళ ఎవరైనా డీజే లను పెడితే ఆ గణేష్ కమిటీపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని జాగిర్యాల వీడీసీ సభ్యులకు తెలియజేశారు. విగ్రహాలను తీసుకువెళ్లే వాహనాలపై మద్యం మత్తులో ఉన్నవారిని అనుమతించకూడదని తెలిపారు. చిన్నపిల్లలని, పెద్దవారిని నిమజ్జన సమయంలో తీసుకొని వెళ్లకూడదని, కరెంటు తీగలను గమనించి నడపాలని, నిమజ్జనానికి ఊరేగింపుగా వెళ్లేటప్పుడు రోడ్లను పూర్తిగా బ్లాక్ చేయకూడదన్నారు. కార్యక్రమంలో విడిసి సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఐ మహేష్

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

భారీ వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య డిమాండ్ చేశారు. ఇటీవల తుఫాను భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2024న జిల్లా కేంద్రంలో సాయినగర్ ప్రెస్ మీట్‌లో వేల్పూర్ భూమయ్య మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జిల్లావ్యాప్తంగా 1500 ఎకరాలలో వరి, సోయా, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయని ఆయన అన్నారు. దీనితోపాటు 100కు పైగా ఇండ్లు దెబ్బతిన్నాయని, 50 చోట్ల ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్ రోడ్లు దెబ్బతిన్నాయని వార్తలు వస్తున్నాయని భూమయ్య అన్నారు. వ్యవసాయ, రెవెన్యూ, ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి సమగ్రమైన నివేదికను ప్రభుత్వానికి అందించి బాధితులకు తగిన పరిహారం అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ భారీ వర్షాల వల్ల ఇండ్లు కూలిపోయిన పేదలకు నిత్యావసర సరుకులు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ గౌడ్, పర్వయ్య, విట్టల్ మార్క్స్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వేల్పూర్ భూమయ్య

ధర్మ రక్షక్ సేన గణేష్ మండలి వద్ద అన్నదానం

నవతెలంగాణ-గాంధారి/లింగంపేట్

మండల కేంద్రంలో ధర్మ రక్షక్ సేన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఆంజనేయులు ధర్మ రక్షక్ సేన వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పాల్గొన్నారు.



గాంధారిలో...

లింగంపేట్: మండల కేంద్రంలోని బ్రేవ్ నైస్ యూత్ గణేష్ మండలి ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు ప్రసాద్, రవి, రామారావు, విజయ్, గోపాల్, బ్రహ్మయ్య, తేజ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ ఆవరణలో గణపతి ఉత్సవాలు

నవతెలంగాణ-భిక్కనూర్

వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీసులు ప్రతిష్ఠించిన మట్టి వినాయకునికి సోమవారం ఎస్సై సాయికుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించేందుకు మట్టి వినాయక ప్రతిమను పోలీస్‌స్టేషన్ ఆవరణలో ప్రతిష్ఠించి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

డీలర్లకు నియామకపత్రాలను ఇవ్వాలి

నవతెలంగాణ-బాన్సువాడ(నసురుల్లాబాద్)

బాన్సువాడ డివిజన్ పరిధిలోని 10 మండలాలకు డీలర్ల నియామకానికి సంబంధించిన ఆర్డర్ కాపీలు ఇవ్వాలని సోమవారం సబ్ కలెక్టర్ కిరణ్మయికి 28 మంది అభ్యర్థులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అర్హత పొందిన అభ్యర్థులు మాట్లాడుతూ... గత నెలలో రేషన్ డీలర్ల నియామక నోటిఫికేషన్ జారీ చేసి మౌఖిక పరీక్ష, ఇంటర్వ్యూ నిర్వహించారని, ఇంటర్వ్యూలో అర్హత పొందిన వారికి ఇప్పటివరకు నియామకపత్రాలు ఇవ్వకపోవడంపై వినతిపత్రాన్ని అందజేశారు. గత నెల రాత పరీక్ష నిర్వహించారని, ఇంటర్వ్యూలలో ఉత్తీర్ణులయ్యామని, ఇప్పటివరకు ఆర్డర్ కాపీ ఇవ్వలేదని వివరించారు. గత నెలలోనే స్థానిక తహశీల్దార్ కార్యాలయాల్లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసి ఆర్డీవో కార్యాలయానికి పంపించారన్నారు. కానీ ఇప్పటివరకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని వివరించారు. సమస్య పరిష్కరిస్తానని సబ్ కలెక్టర్ వారికి హామీ ఇచ్చారని తెలిపారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడికి సన్మానం

నవతెలంగాణ-కోటగిరి

మండల కేంద్రంలోని రచ్చ గల్లీ పాఠశాలలో గత 12 సంవత్సరాల నుంచి విద్యాబుద్ధులను నేర్పిస్తున్న ఉపాధ్యాయులు వడ్డే వీరేశం బదిలీపై రుద్రూర్ మండలంలోని రాయకూర్‌కు వెళ్లడంతో సోమవారం ఘనంగా సన్మానించారు. ఆయన స్థానంలో ఉపాధ్యాయులు ద్రోణవల్లి ఉదయ్ వచ్చారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్త జమున, ఉపాధ్యాయులు ద్రోణవల్లి ఉదయ్, గంగరాజు, ఫాతిమా తదితరులు సన్మానించారు.

అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా భిక్కనూర్ మండల కేంద్రంలో అక్రమంగా భవనం నిర్మించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ భిక్కనూర్ మండల కేంద్రానికి చెందిన బుర్లా శ్రావణ్ కుమార్ సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధితుడు మాట్లాడుతూ.. 'బూర్ల వెంకటేశం ఐదు సంవత్సరాల క్రితం ఇంటి నెంబర్ 12-55 నెంబర్ గల మూడంతస్తుల భవనాన్ని గ్రామపంచాయతీ నిబంధనలకు విరుద్ధంగా కొలతలు సృష్టించి ఇంటి నిర్మాణం చేపట్టారు. ఆ ఇంటి నిర్మాణంతో నా ఇల్లు కూలిపోయే ప్రమాదంలో ఉంది. ఆ నిర్మాణంపై తగిన చర్యలు తీసుకోవాలి. అక్రమ ఇంటి నిర్మాణంపై చర్యలు తీసుకొని ఇంటిని కాపాడాలి.' అని వినతి పత్రంలో కోరాడు.